@vaartanews @mvnewstv www.mivaartanews.com

TGBIL/25/A0512

# మన వార్త

AP EDITION

విజయవాడ

ప్రతి అక్షరం... ప్రజల కోసం

సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

ఆదివారం31 మే 2026

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది



## ఆపరేషన్ సింధూర్ 2.0'కు భారత్ సన్నద్ధం

- త్రివిధ దళాలు అలర్ట్ అన్న ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది!
- భారత సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది సంచలన వ్యాఖ్యలు
- శత్రు దేశాల కుతంత్రాలను తిప్పికొట్టేందుకు, దేశ రక్షణే ధ్యేయంగా భారత్ 'ఆపరేషన్ సింధూర్ 2.0'కు సన్నద్ధమవుతోంది
- కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్ చర్యలకు ప్రతిస్పందనగా భారత్ అవలంబించిన కఠిన సైనిక వైఖరి ఇంకా కొనసాగుతూనే ఉంది



## డీఎస్సీ నిర్వహణపై ఆరోపణలు అవాస్తవం

- మెరిట్ ఆధారంగానే నియామకాలు: కోన శశిధర్
- డీఎస్సీ ఎంపికలో అర్హత ఉన్నవారిని ఎవరినీ పక్కనపెట్టలేదన్న విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్
- డీఎస్సీ నోటిఫికేషన్‌ను అడ్డుకునేందుకు 241 కేసులు వేసినా కేవలం 148 రోజుల్లోనే ప్రక్రియను పూర్తి చేశామని వెల్లడి

**అమరావతి**

మెగా డీఎస్సీ-2025 నిర్వహణలో ఎలాంటి అక్రమాలు జరగలేదని విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ స్పష్టం చేశారు. 2018 తర్వాత మళ్లీ 2025లో ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్?ను అడ్డుకునేందుకు 241 కేసులు వేసినా రికార్డు టైంలో 148 రోజుల్లో ప్రక్రియను పూర్తి చేశామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఒకే సబ్జెక్టుకు వివిధ తేదీల్లో పరీక్షలు నిర్వహించడంతో వేర్వేరు పేపర్లే ఉంటాయని విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ వివరించారు. ఒక్కో సబ్జెక్టుకు సుమారు 3 వేల ప్రశ్నలతో క్వశ్చన్ బ్యాంకు రూపొందించామని కోన శశిధర్ తెలిపారు. - మిగతా3లో

# తెలుగువారు ఎక్కడ ఉన్నా తెలుగుజాతి ఒక్కటే



- గొడ్డలితో రాజకీయాలు చేస్తారా?
- ఇలాంటివాళ్లు ప్రజాస్వామ్యానికి పనికిరారు: సీఎం చంద్రబాబు
- సైకో కంటే గొడ్డలి పార్టీ అనే అంశాన్ని ప్రజలు బాగా గుర్తించారన్న చంద్రబాబు
- ప్రజాస్వామ్యానికి ఇలాంటి వాళ్లు పనికిరారని వ్యాఖ్య
- ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడకూడదు
- తెలుగుదేశం పార్టీ పుట్టిందే తెలంగాణ గడ్డపై..
- తెలంగాణలో ఇప్పటికీ బలమైన క్యాడర్ ఉంది.

**అమరావతి**

గొడ్డలి పార్టీ అని ప్రజల్లోకి వెళ్లే కొద్ది సైకోలో ఫ్రస్ట్రేషన్ పెరుగుతోందని సీఎం చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. సైకో కంటే గొడ్డలి పార్టీ అనే అంశాన్ని ప్రజలు బాగా గుర్తించారని చెప్పారు.'వైఎస్సార్సీపీ నెవ్వర్ ఎగైన్?, ఎన్డీయే ఎగైన్? అండ్ ఎగైన్?' అనేది కూడా ప్రజల నినాదంగా మారుతోందని వెల్లడించారు. ఇప్పుడు వెలుగులోకి వస్తున్న వైఎస్ కుటుంబ అరాచకాలు తనకు కూడా కొన్ని తెలియవన్నారు. 30 ఏళ్ల క్రితమే కడప జిల్లాలో పాలెగాళ్ల రాజ్యంపై వేసిన పుస్తకాన్ని ఇప్పుడు అందరూ చదువుతున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యానికి ఇలాంటి వాళ్లు పనికిరారని స్పష్టంచేశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో తాజా రాజకీయ పరిణామాలపై చంద్రబాబు మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. నక్సలైట్లు గన్‌తో రాజ్యాధికారాన్ని సాధించలేరని చంద్రబాబు - మిగతా3లో



## "విశ్వగురువు అని ప్రగల్భాలు పలకడమే

- ఒక్క పరీక్ష కూడా సరిగ్గా నిర్వహించలేరు"
- మోదీపై రాహుల్ విమర్శలు
- దేశంలో విద్యావ్యవస్థ మాఫియా చేతుల్లోకి వెళ్లిపోయింది
- దేశానికి చదువుకున్న ప్రధానమంత్రి అవసరం ఎంతైనా ఉంది
- కేజ్రీవాల్ ఘాటు వ్యాఖ్యలు

## ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితాలో ఎస్ఐఆర్ ఒకటి

- విపక్షాల విమర్శల వేళ సీఈసీ జ్ఞానేశ్ కుమార్
- గత కొంతకాలంగా ఎస్ఐఆర్‌పై విమర్శలు గుప్పిస్తున్న విపక్షాలు
- సీఈసీతో కలిసి పనిచేస్తున్న దేశంలోని ప్రముఖ న్యాయవాదులందరికీ, అలాగే 11 లక్షల బూత్ స్థాయి అధికారులు, 15 లక్షల బూత్ స్థాయి ఏజెంట్లకు వందనాలు"





### రేపు ధవళేశ్వరం బ్యారేజీ నుంచి

## కాల్వలకు నీటి విడుదల


- తూ.గో. జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం
- రేపు ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాల్వలకు నీటి విడుదలకు నిర్ణయం
- దశల వారీగా కాల్వలకు నీటిని విడుదల చేయాలని నిర్ణయం

**అమరావతి**

ధవళేశ్వరం బ్యారేజీ నుంచి డెల్టా కాలువల్లోకి సాగునీటిని రేపటి నుంచి విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా, ముందస్తు ఖరీఫ్ సీజన్ కోసం నీటిని విడుదల చేసే నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. కాలువలపై మరమ్మతు పనులు కొనసాగుతున్న దృష్ట్యా, డెల్టా కాలువలకు నీటిని దశలవారీగా విడుదల చేయాలని నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. వివిధ కాలువల నిర్దిష్ట పరిస్థితులను బట్టి, ఆయా కాలువలకు నీటి విడుదల ప్రక్రియ దశలవారీగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశమైంది. ఈ సమావేశంలో తూర్పు గోదావరి - మిగతా3లో

## కేదార్‌నాథ్ ట్రెక్కింగ్ మార్గంలో భారీ రద్దీ

- ఉత్తరాఖండ్‌లో కొనసాగుతున్న చార్‌ధామ్ యాత్ర
- కేథార్‌నాథ్ ధామ్‌కు భారీగా తరలివస్తున్న భక్తులు
- ఆ నడక మార్గంలో భారీగా రద్దీ
- దీంతో ఇబ్బంది పడుతున్న వృద్ధ భక్తులు, చిన్నారులు



## రాజస్థాన్‌లో ఇసుక తుపాన్ బీభత్సం

- పట్టపగలే చిమ్మచీకట్లు!
- రాజస్థాన్‌లోని చురు, బికనేర్ ప్రాంతాల్లో చెలరేగిన ఇసుక తుపాన్
- ఆ తరువాత కురిసిన భారీ వడగళ్ల వాన





## కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్

- జూన్ 3న ప్రమాణస్వీకారం
- జూన్ 3న డీకే ప్రమాణస్వీకారం
- స్వయంగా ప్రకటించిన కేపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్

# దేశంలో విభిన్నంగా చెత్త సేకరణ విధానం

- జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను సందర్శించిన పవన్
- పనితీరు, నిర్వహణపై ఆరా
- జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను సందర్శించిన పవన్
- చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి తయారు చేస్తున్న జిందాల్ ప్లాంట్



**పల్నాడు**

ఒక క్రమపద్ధతిలో చెత్తను సేకరిస్తే, దాని వినియోగం ద్వారా అద్భుతాలు చేయవచ్చని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా కొండవీడులోని జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్‌ను ఆయన సందర్శించారు. చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్రక్రియను ఆసాంతం పరిశీలించారు. చెత్తను ఎలా వేరు చేస్తారు దాన్ని ప్లాంట్‌లో ఎలా శుద్ధి చేస్తారు దేనికి ఉపయోగిస్తారనే విషయాలను ప్లాంట్ ప్రతినిధులు పవన్‌కు వివరించారు. ముఖ్యంగా చెత్తను బాయిలర్లలో మండించడం ద్వారా విద్యుత్ తయారీ ఎలా జరుగుతుంది చివరికి బూడిదను ఇటుకల తయారీకి ఎలా వినియోగించుకోవచ్చు అనే విషయాలను ప్లాంట్ ప్రతినిధులు పవన్‌కు - మిగతా3లో

# రాజస్థాన్‌లో ఇసుక తుపాన్ బీభత్సం

రాజస్థాన్‌లో ఇసుక తుపాను బీభత్సం సృష్టించింది. చురు, బికనేర్ ప్రాంతాలను ఇసుక తుపాను అతలాకుతలం చేసింది. సునామీ తరహాలో భారీ ఈదురు గాలులతో నివాస ప్రాంతాలను ఇసుక ముంచెత్తింది. ఇసుక తుపానుకు వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తుపాను ధాటికి పట్టపగలే చిమ్మచీకట్లు కమ్ముకున్నాయి. ఇసుక తుపాను అనంతరం కొన్నిచోట్ల భారీ వర్షం కురిసింది.



**పట్టపగలే కమ్ముకున్న చీకట్లు**

రాజస్థాన్‌లోని చురు, బికనేర్ ప్రాంతాల్లో వాతావరణం అకస్మాత్తుగా మారిపోయింది. ఆకాశాన్ని భారీ ధూళి మేఘాలు కమ్మేయడంతో పట్టపగలే రాత్రిని తలపించింది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో భయంకరమైన ఇసుక తుపాను విరుచుకుపడింది. సుడిగాలిలా చెలరేగిన భారీ ధూళి మేఘాలు ఆకాశాన్ని పూర్తిగా కప్పేశాయి. విపరీతమైన వేగంతో గాలులు వీయడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. రోడ్లపై కొద్ది మీటర్ల దూరం కూడా కనిపించని పరిస్థితి నెలకొనడంతో వాహనాలు హెడ్‌లైట్ల సాయంతో మెల్లగా కదిలాయి.

**భారీ వర్షం**

ఇసుక తుపానుకు స్థానిక మార్కెట్లలో గందరగోళం నెలకొంది. బలమైన గాలులు, ఇసుక తుపాన్ నుంచి రక్షించుకునేందుకు ప్రజలు సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. ఈ భీకర గాలులకు పలు ప్రాంతాల్లో చెట్లు, కరెంటు స్తంభాలు దెబ్బతిన్నాయి. ఇసుక తుపాను అనంతరం కొన్నిచోట్ల భారీ వడగళ్ల వర్షం కురిసింది. దట్టమైన ఇసుక తుఫాను, భారీ వర్షం కారణంగా స్థానికుల రోజువారీ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సర్దార్‌షహర్ ప్రాంతంలో ధూళి మేఘాల తీవ్రత ఎక్కువగా కనిపించింది. ఆకాశాన్ని ఇసుక మేఘాలు పూర్తిగా కమ్మేయడంతో, పట్టపగలే దట్టమైన చీకట్లు అలుముకున్న దృశ్యాలు చూపరులను భయాందోళనలకు గురిచేశాయి.

**మరో 4–5 రోజులపాటు ఇదే పరిస్థితి**

వెస్టర్న్ డిస్టబెన్స్ వల్ల రాజస్థాన్‌లో మరో 4,5 రోజులపాటు ఇదే విధంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. అదే సమయంలో ఇసుక తుపానులు కూడా కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు వద్దని శనివారం సూచించింది.

వాస్తవానికి గడచిన 24 గంటల్లో రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో బలమైన ఈదురు గాలులతో కూడిన తుపానులు, వర్షాలు సంభవించాయి. కాగా ధోల్‌పుర్ జిల్లాలోని బారి ప్రాంతంలో అత్యధికంగా 58 మిల్లీమీటర్ల వర్షం నమోదైంది. జైపుర్‌లోని వాతావరణ కేంద్రం సమాచారం ప్రకారం, బికనీర్, జైపుర్, అజ్మీర్, భరత్‌పుర్, కోట, జోధ్‌పుర్, ఉదయ్?పుర్ డివిజన్లలోని పలు ప్రాంతాల్లో ఈ రోజు గంటకు 60 నుంచి 70 కి.మీ వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. మరికొన్ని చోట్ల ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఇంకొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వానలతోపాటు పిడుగులు పడే అవకాశముందని హెచ్చరించింది. రాష్ట్రంలో ఇలాంటి వాతావరణ పరిస్థితులు మరో నాలుగైదు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉందని, కనుక ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కాగా, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా, చాలా ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని, ఇది తీవ్ర వేడిమి, వడగాల్పుల నుంచి ప్రజలకు కాస్త ఉపశమనం కలిగించే అవకాశం ఉందని వాతావరణ శాఖాధికారులు తెలిపారు.

**ఇంతకీ వెస్ట్రన్ డిస్టర్బెన్స్ అంటే ఏమిటి?**

వెస్ట్రన్ డిస్టర్బెన్స్ అనేది మధ్యధరా సముద్ర ప్రాంతంలో ఏర్పడి, భూమికి అత్యంత ఎత్తులో వీచే జెట్ స్ట్రీమ్స్ అనే బలమైన పశ్చిమ గాలుల ద్వారా భారత ఉపఖండం వైపు కొట్టుకువచ్చే ఒక అల్పపీడన వ్యవస్థ. పశ్చిమ దిశ నుంచి ప్రయాణిస్తూ కాస్పియన్, అట్లాంటిక్ మహాసముద్రాల నుంచి తేమను గ్రహించే ఈ తుపాను వ్యవస్థ, హిమాలయ పర్వతాలను ఢీకొన్నప్పుడు జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ వంటి ఉత్తర పర్వత ప్రాంతాలలో భారీ హిమపాతాన్ని, అలాగే పంజాబ్, హరియాణా, రాజస్థాన్, దిల్లీ వంటి మైదాన ప్రాంతాలలో అకాల వర్షాలు, ఈదురు గాలులు, ఇసుక తుపానులను తీసుకువస్తుంది. శీతాకాలంలో కురిసే ఈ వర్షాలు భారతదేశంలో రబీ పంటలకు (ముఖ్యంగా గోధుమలకు) ఎంతో మేలు చేకూరుస్తాయి. కానీ ఎండాకాలంలో దీని వల్ల తీవ్రమైన దుమ్ము తుపానులు, వడగళ్ల వానలు పడతాయి. దీని చాలా వరకు ఆస్తి నష్టాన్ని, కొన్నిసార్లు ప్రాణనష్టానికి కారణమవుతుంటాయి.

# కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్


కర్ణాటక తదుపరి ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ పగ్గాలు చేపట్టనున్నారు. శనివారం సాయంత్రం బెంగళూరులో జరిగిన కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశంలో సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాజీ సీఎం సిద్ధరామయ్య డీకే పేరును ప్రతిపాదించగా ఎమ్మెల్యేలంతా సమర్థించారు. దీంతో కర్ణాటక కాంగ్రెస్ సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఏఐసీసీ పరిశీలకులు ప్రకటించారు. అయితే కేవలం పది నిమిషాల్లోనే సీఎల్పీ భేటీ ముగియడం గమనార్హం.

**జూన్ 3న ప్రమాణ స్వీకారం**

కర్ణాటక కొత్త ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రమాణస్వీకారోత్సవం జూన్ 3న జరగనుంది. ఈ విషయాన్ని కర్ణాటక కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు జీసీ చంద్రశేఖర్ ప్రకటించారు. కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారోత్సవం లోక్‌భవన్‌లో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నిరాడంబరంగా నిర్వహించాలనే ఉద్దేశంతోనే సీఎం ప్రమాణస్వీకారోత్సవ వేదికను లోక్‌భవన్‌కు మార్చినట్లు చంద్రశేఖర్ చెప్పారు. ట్రాఫిక్ రద్దీ తలెత్తకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు ఎవరు కూడా లోక్‌భవన్‌కు రావద్దన్నారు. పార్టీ నిర్ణయానికి అందరూ సహకరించాలని చంద్రశేఖర్ కోరారు.

**గవర్నర్‌తో డీకే భేటీ**

కాగా, డీకే శివకుమార్ ఈ రోజు ఉదయం? లోక్‌భవన్‌లో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్‌తో భేటీ అయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపైనే వీరిద్దరి మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. ఎందుకంటే, గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ ఆదివారం ధర్మస్థలలో జరిగే ఉపరాష్ట్రపతి పర్యటనకు హాజరుకావాల్సి ఉంది. ఇందుకోసం ఆయన ఈ రోజే బెంగళూరు వెళ్తున్నారు. గవర్నర్ అందుబాటులో ఉండరనే ఉద్దేశంతోనే, సీఎల్పీ సమావేశానికి ముందే డీకే ఆయనతో భేటీ అయినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.



**మంత్రివర్గంలో సిద్ధరామయ్య కొడుకు?**

శివకుమార్? సీఎం అయ్యాక, కొత్త మంత్రి వర్గంలో సిద్ధరామయ్య కుమారుడికి చోటు దక్కే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఎందకంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన అనంతరం దిల్లీ వెళ్లిన సిద్ధరామయ్య, కొత్త క్యాబినెట్‌లో తన తరఫున మంత్రుల జాబితాను పార్టీ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ పరిశీలన కోసం అందించారు. అందులోనూ తన కుమారుడు, ఎమ్మెల్సీ డాక్టర్ యతీంద్రకు ఉపముఖ్యమంత్రి పదవితోపాటు, కీలక శాఖలు కేటాయించాలని ప్రత్యేకంగా కోరినట్లు తెలుస్తోంది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, సిద్ధరామయ్య ప్రభుత్వంలోని మంత్రుల్లో దాదాపు సగం మందికి కొత్త మంత్రివర్గంలో చోటు దక్కకపోవచ్చని సమాచారం.

**సీఎం మార్పు వల్ల నో యూజ్**

కర్ణాటక కాంగ్రెస్? సర్కార్?పై బీజేపీ ఎంపీ, మాజీ సీఎం బసవరాజ్? బొమ్మై శనివారం విమర్శల వర్షం కురిపించారు. కొత్త సీఎం ప్రమాణ స్వీకారం చేయడం వల్ల సామాన్య ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. అసలు రాష్ట్రంలో అర్థవంతమైన మార్పు వచ్చే అవకాశమే లేదని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం కర్ణాటక భారీ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆరోపించారు. సరైన పాలన లేకపోవడం, అభివృద్ధి శూన్యం కావడం వల్ల ప్రజల్లో, ముఖ్యంగా ఓబీసీ సామాజిక వర్గంలో తీవ్ర నిరాశ నెలకొందన్నారు. వారి అసంతృప్తి భవిష్యత్ ఎన్నికల్లో స్పష్టంగా కనిపిస్తుందని జోస్యం చెప్పారు. "ప్రస్తుతం రాష్ట్రం భారీ రుణాల భారంతో కొట్టుమిట్టాడుతోంది. సుపరిపాలన, అభివృద్ధి లేక ప్రజల్లో నైరాశ్యం అలముకుంది. ప్రజలు, ప్రత్యేకించి ఓబీసీ వర్గం నిరంతరం నిరాశకు గురవుతున్నారు. అది ప్రభావం వచ్చే ఎన్నికల్లో కనిపిస్తుంది" అని బొమ్మై హెచ్చరించారు. సిద్ధరామయ్య మే 28న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత, కర్ణాటక కాంగ్రెస్?లో నాయకత్వ మార్పు, సంస్థాగత పునర్వ్యవస్థీకరణ జరుగుతున్న తరుణంలో బొమ్మై ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

కాగా, సిద్ధరామయ్య రాజీనామాను గవర్నర్ థావర్?చంద్ గెహ్లోత్? ఆమోదించడంతో పాటు మంత్రిమండలిని కూడా రద్దు చేశారు. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తయ్యే వరకు సిద్ధరామయ్యను ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరారు. కాగా ఈ రోజు సాయంత్రం జరగనున్న సీఎల్?పీ సమావేశంలో డీకే శివకుమార్?ను లాంఛనగా ముఖ్యమంత్రిగా ఎన్నుకునే అవకాశం కనిపిస్తోంది. ఇది కాస్త సజావుగా సాగితే, ఆ తర్వాత రాజ్యసభ నామినేషన్లు, ఎమ్మెల్సీ పదవులతో సహా కీలక నియామకాలను ఖరారు చేసేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది.

# "విశ్వగురువు అని ప్రగల్భాలు పలకడమే

దేశ విద్యావ్యవస్థను ప్రధాని నరేంద్ర మోదీ పూర్తిగా నాశనం చేశారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శనివారం తీవ్ర విమర్శలు చేశారు. ఒకవైపు దేశాన్ని విశ్వగురువుగా చెప్పుకుంటున్న మోదీ సర్కార్, కనీసం ఒక్క పరీక్షను కూడా సరిగ్గా నిర్వహించలేకపోతోందని ఆయన ఆరోపించారు.

అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం శనివారం భారతదేశ వ్యాప్తంగా 'సీయూఈటీ–యూజీ 2026 పరీక్ష' నిర్వహించారు. అయితే సాంకేతిక సమస్యలు తలెత్తడంతో కొన్ని కేంద్రాల్లో పరీక్ష ఆలస్యమైందని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్?టీఏ) ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ, ప్రధాని మోదీని ఉద్దేశించి ఎక్స్ వేదికగా ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు. చార పరీక్షాఏ౦। ఏక కరోడ? బచ్చే। ఏక భీ ఈమానదారీ సే నహీం హో పాఈ।

దావే " విశ్వగురు" కే, మగర దేశ మేం ఏక పరీక్షా నహీం కరవా సకతే – మోదీ జీ నే పూరీ శిక్షా వ్యవస్థా తబాహ కర దీ హై।

జిస పీఢ?ాకా భవిష్య ఆప బర్బాద కర రహే హైం – వహీ పీఢ?ా ఆపకా హిసాబ కరేగీ।౦="" జూ౧--- తీఝుప్త్రబశ్రీ స్త్రుఅస్త్రఱ (ఏతీఝుప్త్రబశ్రీస్త్రుఅస్త్రఱ) మీఋ 30, 2026

"నీట్?, సీబీఎస్?ఈ, ఎస్?ఎస్?సీ, నేడు సీయూఈటీ. మొత్తం నాలుగు పరీక్షలు, ఒక కోటి మంది విద్యార్థులు. ఒక్క పరీక్షను కూడా నిజాయితీగా నిర్వహించలేకపోయారు. తాము విశ్వగురువు అని ప్రగల్భాలు పలుకుతున్నారు. కానీ దేశంలో కనీసం ఒక్క పరీక్షను కూడా నిర్వహించే సామర్థ్యం లేదు. మోదీజీ మొత్తం విద్యావ్యవస్థను పూర్తిగా నాశనం చేశారు. అయితే మీరు ఏ తరం భవిష్యత్తునైతే పాడు చేశారో, అదే తరం మిమ్మల్ని నిలదీస్తుంది. జవాబుదారీలను చేస్తుంది."

ఇంతకు ముందు కూడా రాహుల్ గాంధీ, ప్రధాని మోదీని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్?లపై తీవ్ర విమర్శలు చేశారు. సీబీఎస్?ఈ వివాదంపై పీఎం మోదీ మౌనం వహించడం, విద్యాశాఖమంత్రిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే, ఆయనకు కేవలం తన ప్రభుత్వ మనుగడపైనే శ్రద్ధ ఉందని, లక్షలాది మంది విద్యార్థులు భవిష్యత్తుపై లేదని రాహుల్ విమర్శించారు. అంతేకాదు నీట్? పేపర్? లీక్?పై ఆందోళన చేపట్టిన విద్యార్థులతో, తాను జరిపిన సంభాషణకు సంబంధించిన ఒక వీడియోను కూడా రాహుల్? ఎక్స్?లో పోస్టు చేశారు. దేశానికి ఒక చదువుకున్న ప్రధానమంత్రి కావాలి: కేజ్రీవాల్?

మరోవైపు నీట్? పేపర్ లీక్ కావడంపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్?) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ శనివారం కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. దేశ విద్యావ్యవస్థ మాఫియా గుప్పిట్లోకి వెళ్లిపోయిందని ఆరోపించారు. నీట్ పరీక్ష పత్రాలను పరీక్ష కేంద్రాలకు తీసుకెళ్లేందుకు ఇండియన్ ఎయిర్? ఫోర్స్? సహాయం తీసుకోనున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. నీట్? పేపర్ లీక్?కు కారణాలు తెలుసుకునే ఉద్దేశం కేంద్రానికి లేదని, దానికి బదులుగా ఇలాంటి వింతైన పనులకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. ఎక్స్ వేదికగా హిందీలో ఓ పోస్టు పెట్టిన కేజ్రీవాల్, మోదీ సర్కార్?పై సెటైర్లు వేశారు. "నీట్? పరీక్ష పేపర్? లీక్ కాకుండా అడ్డుకోవడానికి ఎయిర్? ఫోర్స్‌ను ఉపయోగిస్తారట. దీని వల్ల పేపర్ లీక్?లు ఆగిపోతాయా? మన ప్రభుత్వం చదువుకోని వారిలా ఎలా మాట్లాడుతోంది? ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పరీక్షలు జరుగుతుంటాయి. ఎక్కడైనా ఇలాంటి వింత గురించి విన్నామా? వాస్తవానికి వాళ్లకు పేపర్ లీక్ ఆపాలనే ఉద్దేశం లేదు. దేశ విద్యావ్యవస్థ పూర్తిగా మాఫియా చేతుల్లోకి వెళ్లిపోయింది." అయితే దీనిని సరిదిద్దడానికి అందరూ కలిసికట్టుగా ముందుకు వచ్చి ఏదో ఒకటి చేయాలని కేజ్రీవాల్? పిలుపునిచ్చారు. ఒక్కరుగా ఎవరూ ఏమీ చేయలేరని, అందరూ కలిస్తే ఏదైనా సాధ్యమేనని ఆయన అన్నారు. అదే సమయంలో దేశానికి చదువుకున్న ప్రధానమంత్రి అవసరం ఎంతైనా ఉందని, మోదీపై తనదైన స్టైల్?లో సెటైర్ వేశారు. కాగా, ఇంతకు ముందు నీట్–యూజీ పేపర్ లీకేజీ వ్యవహారంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పరీక్ష నిర్వహణను పర్యవేక్షించేందుకు కమిటీ ఉన్నా నీట్? పేపర్ ఎలా లీకైందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.

## ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితాలో ఎస్ఐఆర్ ఒకటి

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)పై విపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న వేళ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితాల్లో ఒకటని అభిప్రాయపడ్డారు. రేయింబవళ్లు ప్రతికూల ఒత్తిళు ఎదురవుతున్నప్పటికీ పూర్తి పారదర్శకతతో ఓటర్ల జాబితాలను సిద్ధం చేస్తున్నందుకు ఎన్నికల అధికారులను ప్రశంసించారు. దిల్లీలో జరిగిన ఓ సమావేశంలో పాల్గొన్న జ్ఞానేశ్ కుమార్ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

"15 లక్షలకు పైగా బూత్ స్థాయి ఏజెంట్లు, అన్ని జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీల జిల్లా, రాష్ట్ర అధ్యక్షుల పర్యవేక్షణలో 11 లక్షలకు పైగా బూత్ స్థాయి అధికారులు, అసిస్టెంట్ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, ఎన్నికల రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు ఈ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను రూపొందిస్తున్నారు. ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొన్నవారందరూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు. వారందరూ ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితాల్లో ఒక దానిని తయారుచేయడానికి ఎన్నికల సంఘానికి డిప్యూటేషన్‌పై ఉన్నారు. సీఈసీతో కలిసి పనిచేస్తున్న దేశంలోని ప్రముఖ న్యాయవాదులందరికీ, అలాగే 11 లక్షల బూత్ స్థాయి అధికారులు, 15 లక్షల బూత్ స్థాయి ఏజెంట్లకు వందనాలు" అని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పేర్కొన్నారు.

## 'ఆపరేషన్ సింధూర్ 2.0'కు భారత్ సన్నద్ధం

భారత సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది శనివారం (మే 30) సంచలన వ్యాఖ్యలు చేశారు. శత్రు దేశాల కుతంత్రాలను తిప్పికొట్టేందుకు, దేశ రక్షణే ధ్యేయంగా భారత్ 'ఆపరేషన్ సింధూర్ 2.0'కు సన్నద్ధమవుతోందని ఆయన స్పష్టం చేశారు. కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్ చర్యలకు ప్రతిస్పందనగా భారత్ అవలంబించిన కఠిన సైనిక వైఖరి ఇంకా కొనసాగుతూనే ఉందని ఆయన తెలిపారు. మీడియా సంస్థ 'ఏఎన్ఐ'తో మాట్లాడిన జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఆపరేషన్ సింధూర్ ఇంకా కొనసాగుతోంది అని స్పష్టం చేశారు. ప్రస్తుత సరిహద్దు పరిస్థితిని ఆయన తాత్కాలిక ఘర్షణల విరమణగా అభివర్ణించారు. పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించకుండానే శత్రుదేశానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఒకవేళ భవిష్యత్తులో కొత్త ఆపరేషన్ చేపట్టాల్సి వస్తే, కేవలం ఆర్మీ మాత్రమే కాకుండా ఎయిర్ ఫోర్స్, నావికా దళాలు సైతం ఉమ్మడిగా దాడికి సిద్ధంగా ఉన్నాయని ఆయన వివరించారు. తదుపరి యుద్ధం కోసం త్రివిధ దళాలు 24గంటలు సన్నద్ధతతో ఉన్నాయని, వాటి మధ్య సమన్వయాన్ని మరింత పెంపొందిస్తున్నామని తెలిపారు. ఆధునిక యుద్ధ తంత్రం గురించి మాట్లాడుతూ.. "ప్రస్తుత రోజుల్లో యుద్ధభూమి చాలా పారదర్శకంగా మారింది, మన ప్రతి కదలిక అవతలి వారికి తెలిసిపోతుంది. అందువల్ల సరిహద్దు ప్రాంతాల్లో మన సైనికులను, పౌరులను రక్షించడానికి అవసరమైన వ్యూహాత్మక రక్షణ, సైన్య మోహరింపు విషయంలో మనం చాలా జాగ్రత్తగా ఉండాలి" అని ఆర్మీ చీఫ్ పేర్కొన్నారు.

అంతేకాకుండా, కేవలం సరిహద్దుల్లోనే కాకుండా సమాచార యుద్ధంలో గెలవడం కూడా అంతే ముఖ్యమని ఆయన అన్నారు. దేశం మొత్తం ఏకమై, అధికారిక సమాచారాన్ని విశ్వసించినప్పుడే సమాచార యుద్ధంలో విజయం సాధించగలమని, అలాంటి ఐక్యత ఉన్న దేశం ఎల్లప్పుడూ యుద్ధంలో గెలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

**అసలేమిటి ఈ ఆపరేషన్ సింధూర్?**

గత ఏడాది, అంటే 2025 మే 7 -- మే 8 మధ్య రాత్రి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదానికి బలమైన ప్రతీకారంగా భారతదేశం 'ఆపరేషన్ సింధూర్'ను ప్రారంభించింది. అంతకుముందు ఏప్రిల్ 22న కాశ్మీర్‌లోని పహల్గామ్, బైసారన్ లోయలో పాకిస్థాన్ మద్దతు గల ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 26 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఆ ఉగ్రదాడికి గట్టి బుద్ధి చెప్పడానికే భారత సైన్యం ఈ ఆపరేషన్ చేపట్టింది. ఇప్పుడు దానికి కొనసాగింపుగా పార్ట్–2 ఆపరేషన్ సింధూర్ 2.0కు కూడా త్రివిధ దళాలు సర్వసన్నద్ధంగా ఉన్నాయని ఆర్మీ చీఫ్ ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## కేదార్‌నాథ్ ట్రెక్కింగ్ మార్గంలో భారీ రద్దీ

ఉత్తరాఖండ్‌లో ఉన్న ప్రపంచ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన కేదార్‌నాథ్‌కు భక్తులు పోటెత్తుతున్నారు. బాబా కేదార్‌నాథ్‌ను చూసేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. దీంతో కేదార్‌నాథ్ ధామ్‌కు వెళ్లే 19 కిలోమీటర్ల పొడవైన కాలినడక (ట్రెక్కింగ్) మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ కాలినడక మార్గంలో నెలకొన్న రద్దీకి సంబంధించిన అనేక వీడియోలు వెలుగులోకి వచ్చాయి. ఇవి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కేదార్‌నాథ్ ధామ్ ట్రెక్కింగ్ మార్గంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు తీర్థయాత్ర నిర్వహణ, భక్తుల భద్రతకు సంబంధించి తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఈ నడక మార్గంలోని భీంబలి, లించోలి, జంగల్‌చట్టి వంటి కీలక ప్రాంతాల్లో దారి అత్యంత ఇరుకుగా ఉండటం వల్ల భక్తుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఓవైపు వేలాది మంది భక్తులు బాబా కేదార్‌నాథ్ ఆశీస్సుల కోసం కాలినడకన ఈ కఠినమైన యాత్రను సాగిస్తున్నారు. మరోవైపు గుర్రాలు, డోలీలు (పల్లకీలు), స్థానిక సేవా ప్రదాతల రాకపోకలు వివిధ ప్రదేశాలలో రద్దీని మరింత పెంచుతున్నాయి. ఫలితంగా భక్తులు గంటల తరబడి రద్దీలో చిక్కుకుని, ముందుకు సాగడానికి దారి క్లియర్ అయ్యేంత వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు, తుంగనాథ్ ధామ్ వద్ద భక్తుల మధ్య జరిగిన ఘర్షణలకు సంబంధించిన వీడియోలు బయటకు వచ్చాయి. దీంతో పరిపాలనాపరమైన ఏర్పాట్ల సమర్థతపై తీవ్రమైన చర్చ మొదలైంది. కేథార్‌నాథ్ ధామ్ కాలినడక మార్గంలో రద్దీకి సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోల్లో భారీ సంఖ్యలో భక్తులు ఒకరి వెనుక ఒకరు అతి దగ్గరగా నిలబడి పొడవైన క్యూలలో వేచి ఉండటం స్పష్టంగా కనిపిస్తోంది. భీంబలి, లించోలి ప్రాంతాల్లో పరిస్థితి మరీ క్లిష్టంగా ఉన్నట్లు తెలుస్తోంది. అక్కడ దారి ఇరుకుగా ఉండటం వల్ల రాకపోకలకు తరచుగా అంతరాయాలు కలుగుతున్నాయి. వృద్ధ భక్తులు, మహిళలు, చిన్న పిల్లలతో ప్రయాణించేవారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

**భద్రతపై భక్తులు ఆందోళన**

మరోవైపు, కాలినడక మార్గంలో భద్రతా ఏర్పాట్లు ఆశించిన ప్రమాణాలకు అనుగుణంగా లేవని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాల్లోనూ, లోతైన లోయలకు ఆనుకుని ఉన్న మార్గాల్లోనూ తగినంత బారికేడింగ్, భద్రతా మౌలిక సదుపాయాల కొరత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. జనాభా నియంత్రణ, యాత్ర నిర్వహణ కోసం పోలీసులు, భద్రతా సిబ్బందిని తగినంతగా మోహరించలేదని ఆరోపిస్తున్నారు. యాత్రికుల భద్రతను నిర్ధారించడానికి, సున్నితమైన ప్రదేశాల్లో అదనపు పోలీసు బలగాలను మోహరించాలని, పటిష్ఠమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, ట్రెక్కింగ్ మార్గం వెంబడి సమర్థవంతమైన జన నియంత్రణ యంత్రాంగాలను అమలు చేయాలని భక్తులు అధికారులను కోరారు. ప్రస్తుతం, కేదార్‌నాథ్ ట్రెక్కింగ్ మార్గంలో పెరుగుతున్న జనసందోహం, తరచుగా ఏర్పడుతున్న రద్దీ పరిస్థితులు భక్తులకు ఆందోళన కలిగిస్తున్నాయి. కేదార్‌నాథ్ ట్రెక్కింగ్ మార్గంలో యాత్రికుల భద్రతను నిర్ధారించడానికి సాధ్యమైన అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని పోలీసు సూపరింటెండెంట్ నిహారిక తోమర్ తెలిపారు. మార్గంలోని ఇరుకైన ప్రదేశాల్లో యాత్రికులు ఒకరి వెనుక ఒకరు వరుసలో నడవాలని సూచనలు జారీ చేశారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తుంగనాథ్ ధామ్ వద్ద భక్తుల మధ్య ఘర్షణలు జరుగుతున్నట్లు చూపే వీడియోలు వైరల్ అవుతున్నాయని, ఈ సంఘటనలకు సంబంధించి తగిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

**రోడ్లపై ట్రాఫిక్ జామ్– భక్తుల ఇక్కట్లు**

ఉత్తరాఖండ్‌లో ప్రస్తుతం చార్‌ధామ్ యాత్ర కొనసాగుతోంది. ఈ యాత్ర కోసం భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఈ భారీ జనసందోహం ప్రభావం రోడ్లపై స్పష్టంగా కనిపిస్తోంది. చార్‌ధామ్ యాత్రా మార్గాల్లో తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. దీంతో యాత్రికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ ట్రాఫిక్ చిక్కులకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. బద్రీనాథ్ ధామ్ యాత్రతో పాటు హేమకుండ్ సాహిబ్ యాత్ర కూడా ఇప్పుడు ప్రారంభమైంది. ఈ మార్గంలో ట్రాఫిక్ రద్దీ భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మరింత పెంచింది. గత నాలుగు రోజులుగా జోషీమఠ్– మార్వారీ రోడ్డు మార్గంలో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో చార్‌ధామ్ యాత్రికులు, హేమకుండ్ సాహిబ్ వెళ్లే భక్తులు గంటల తరబడి రోడ్లపైనే చిక్కుకుపోయారు. చార్‌ధామ్ యాత్ర సందర్భంగా పెరిగిపోతున్న ఈ జనసమూహం, వాహనాల రద్దీ వల్ల ఏర్పడుతున్న నిరంతర ఒత్తిడి పోలీసులను, స్థానిక యంత్రాంగాన్ని ఉక్కిరిబిక్కిరి చేసింది.

# దేశంలో విభిన్నంగా చెత్త సేకరణ విధానం

-మొదటిపేజీ తరువాయి

వివరించారు. ఈ సందర్భంగా ఏపీకి చెత్త సేకరణ విషయంలో ఉన్న అవకాశాలను జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ ఆపరేషన్స్ హెడ్ ఎంవీ చారి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్?కు వివరించారు.

రాష్ట్రంలో రోజువారీగా 7200 టన్నుల పొడి చెత్త ఉత్పత్తవుతుంది. కొండవీడు జిందాల్ ప్లాంట్ సామర్థ్యం రోజువారీ 1400 టన్నుల పొడి చెత్తను ప్రాసెస్ చేసి, సగటున 20 మెగావాట్ల విద్యుత్?ను ఉత్పత్తి చేస్తోంది. దాన్ని రాష్ట్ర విద్యుత్ గ్రిడ్?తో అనుసంధానం చేసి, ఏపీ ఇంధన అవసరాలు తీరుస్తోంది. విశాఖలోనూ జిందాల్ ప్లాంట్ ఉత్తరాంధ్ర రీజియన్ చెత్తను సేకరించి 15 మెగావాట్ల కరెంట్? ఉత్పత్తి చేస్తోంది. ఈ తరహా ప్లాంట్లను రాష్ట్రంలో మరో ఆరు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పవన్ కల్యాణ్? తెలిపారు. కాకినాడలో ఇప్పటికే పనులు మొదలు కాగా, నెల్లూరు, వైఎస్సార్ కడప, కర్నూలు, విజయవాడ, తిరుపతి ప్రాంతాల్లో కూడా త్వరలో ఏర్పాటు చేసేందుకు సర్కార్? సుముఖంగా ఉన్నట్లు స్పష్టంచేశారు.

బయో మిథలైజేషన్ ప్లాంట్ల నుంచి బయో గ్యాస్ ఉత్పత్తి చేయవచ్చని ప్లాంట్ ప్రతినిధులు తెలిపారు. పూలు, పండ్లు, కూరగాయాలు, ఆహార వ్యర్థాలను క్రమపద్ధతిలో వేరు చేసి దాని ద్వారా కూడా గ్యాస్ ఉత్పత్తి చేయొచ్చని చెప్పారు. అయితే చెత్త సేకరణ దానిని వేరు చేయడంపై కసరత్తు జరగాలని ఉప ముఖ్యమంత్రి దృష్టికి ప్లాంట్ ప్రతినిధులు తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన పవన్ ?చెత్తను వేరు చేయడం, వివిధ మార్గాల్లో ఉపయోగించుకోవడం ప్రధానమన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన రావాలని అభిప్రాయపడ్డారు.

'గోదావరి పుష్కరాలను కాలుష్యరహితంగా నిర్వహించాలనే పట్టుదలతో కూటమి ప్రభుత్వం ఉంది. గోదావరిలో కలుస్తున్న వ్యర్థాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని భావిస్తున్నాం. ముఖ్యంగా చెత్త నిర్వహణకు జిందాల్ అనుసరిస్తున్న విధానాన్ని అమలు చేస్తాం. గోదావరి పుష్కరాలకు సంబంధించి 268 పంచాయతీలు ప్రత్యక్షంగా భాగస్వామ్యమవుతాయి. ఈ పంచాయతీల్లో చెత్త నిర్వహణ



అనేది చాలా కీలకం. నదిలోకి వ్యర్థాలను విడుదల చేయకుండా, దానిని అందంగా, కాలుష్య రహితంగా తీర్చిదిద్దడం మీద పంచాయతీల అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని' నిర్ణయించినట్టు పవన్ వివరించారు.

సింగపూర్?లో వినియోగించే విద్యుత్?లో 2.8 శాతం చెత్త నుంచి ఉత్పత్తవుతుందని పవన్ కల్యాణ్ వెల్లడించారు. కానీ మన దేశంలో చెత్త సేకరణ విధానం విభిన్నంగా ఉంటుందని గుర్తు చేశారు. సింగపూర్ టాంజాంగ్ టెర్మినల్లో చెత్తను వేరు చేసే ప్రక్రియ చాలా పద్ధతిగా జరుగుతుందన్నారు. అలాంటిది విశాఖపట్నం పోర్టులో కూడా అనుసరించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. మన దేశంలో మధ్యప్రదేశ్?లోని ఇండోర్ నగరపాలక సంస్థ చెత్త సేకరణ విధానం ఆదర్శంగా ఉందని తెలిపారు. చెత్తను ప్రజల దగ్గర నుంచి సేకరించడంతో పాటు వినియోగం వరకు స్ఫూర్తిగా నిలుస్తోందని పవన్ అభిప్రాయపడ్డారు. 'ఇండోర్ వేస్ట్ మేనేజ్మెంట్ మోడల్ రాష్ట్రంలోని అర్బన్, గ్రామీణ ప్రాంతాలకు ఆదర్శం కావాలి. ఏపీని డంపింగ్ యార్డు రహితంగా తీర్చిదిద్దాలంటే వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్స్? మరిన్ని అవసరం. ప్రతి 100 కిలోమీటర్లకు ఒక ప్లాంట్ ఉండటం ద్వారా ఆయా నగరపాలక, మున్సిపాలిటీల చెత్తతో పాటు చుట్టుపక్కలున్న గ్రామ పంచాయతీల ద్వారా కూడా చెత్తను సులభంగా సేకరించే అవకాశం ఉందని' పవన్ పేర్కొన్నారు.

ఒక మెగావాట్ విద్యుత్ తయారీకి అవసరమయ్యే ప్లాంట్? నిర్మాణానికి రూ.25 కోట్ల మేర ఖర్చువుతుందని పవన్ కల్యాణ్ వివరించారు. అలాగే ఒక మెగావాట్ కరెంట్ తయారీకి సగటున 2.5 టన్నుల చెత్తతో పాటు 4.5 టన్నుల స్టీమ్ అవసరం అవుతుందని తెలిపారు. ఈ ప్లాంట్ల ఏర్పాటుతో స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయని వెల్లడించారు. ఈ క్రమంలోనే విద్యుత్? ఉత్పత్తితో పాటు వివిధ రకాలైన పంచాయతీల్లో చెత్త నిర్వహణకు సంబంధించి క్లస్టర్ల వారీగా అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేయాలని పవన్ కల్యాణ్

# డీఎస్సీ నిర్వహణపై ఆరోపణలు అవాస్తవం

-మొదటిపేజీ తరువాయి

పర్మినెంట్ ఉద్యోగాలైన ఇద్దరికి మాత్రమే క్వశ్చన్ బ్యాంకుకు యాక్సెస్ ఉండదని, ప్రతి రోజూ పాస్ వర్డ్స్ మారుతూ ఉంటాయని కోన శశిధర్ స్పష్టం చేశారు. 100కు పైగా ఎస్?ఎస్?సీ, ఆర్ఆర్?బీ, హైకోర్టు పరీక్షలు వంటివి నిర్వహించిన టీసీఎస్ ఐయాన్?కే ఈ బాధ్యతలు అప్పగించామని తెలిపారు. ఇది మాన్యువల్ ఎగ్జామ్ కాదు అని, కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ పద్ధతిలో మెగా డీఎస్సీ నిర్వహించామని వెల్లడించారు. స్కోర్స్ ఇవ్వలేదని చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని కోన శశిధర్ మండిపడ్డారు.

**పారదర్శకంగానే నియామకాలు**

సర్టిఫికెట్ వెరిఫికేషనులో భాగంగా ముందుగా ఆన్?లైన్?లో అప్?లోడ్ చేయాలని నిబంధన పెట్టామని, వెరిఫికెషన్?కు వచ్చినప్పుడు తెస్తామని రిక్వెస్ట్ చేయడంతో ప్రభుత్వం అంగీకరించిందని గుర్తు చేశారు. గతానుభవాల దృష్ట్యా వెయిటింగ్ లిస్టు కాకుండా 1:1 పద్ధతిలో పిలిచామని దీన్ని ఆనాడే అందరికీ చెప్పామని విద్యాశాఖ కార్యదర్శి వెల్లడించారు. వెరిఫికేషన్లో ఎవరైనా ఫెయిల్ అయితే ఆ తర్వాత వారిని వెరిఫికేషన్?కు పిలిచామన్నారు. హారిజాంటల్ రిజర్వేషన్లు స్పోర్ట్స్, మహిళ, దివ్యాంగులు, ఎక్స్ సర్వీస్ మెన్?కు ఇవ్వాల్సి ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్లే కోర్టులు డీఎస్సీ-2025 నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయని తేల్చి చెప్పారు. కొంతమందికి ఉన్న అనుమానాలను నివృత్తి చేశామని తెలిపారు. సంవత్సరం పూర్తైన తర్వాత ఇప్పుడు ఆరోపణలు చేయడం ఆశ్చర్యంగా ఉందని కోన శశిధర్ ఆక్షేపించారు.

**దరఖాస్తు సమయంలోనే సర్టిఫికెట్లు అప్లోడ్**

డీఎస్సీ అభ్యర్థుల మార్కులను వెబ్సైట్లో ప్రచురించామన్నారు. మార్కులు ప్రచురించలేదని కొందరు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తు సమయంలోనే అన్నీ సర్టిఫికెట్లు అప్లోడ్ చేయాలని చెప్పామన్నారు. వేర్వేరుచోట్ల చదవడం వల్ల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ సమయంలో చూపిస్తామని అభ్యర్థించారని తెలిపారు. మరికొందరు అభ్యర్థులు ఈ నిబంధన సడలించాలని కోరడంతో మార్చామని తెలియజేశారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్కు 1:3 నిష్పత్తిలో అభ్యర్థులను పిలిచామన్నారు. స్పోర్ట్స్, డిసేబిలిటీ, మహిళలు, ఎక్స్సర్వీస్మెన్లకు హారిజాంటల్ కోటా అమలు చేశామని పేర్కొన్నారు.

**అర్హత ఉన్నవాళ్లెవరినీ పక్కన పెట్టలేదు**

హారిజాంటల్ రిజర్వేషన్ల వల్ల కొందరు మెరిట్ అభ్యర్థులకు పోస్టు రాలేదు. డీఎస్సీలో అక్రమాలు చేయాల్సిన అవసరం ఎవరికీ లేదని తేల్చిచెప్పారు. అర్హత ఉన్నవాళ్లను ఎవరినీ పక్కన పెట్టలేదని స్పష్టం చేశారు. అభ్యర్థులు అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానాలు ఇచ్చామన్నారు. మేం చెప్పిన సమాధానాలకు కోర్టులు సంతృప్తి చెందాయన్నారు. కోర్టులు సంతృప్తి చెందడం వల్లే నియామకాలకు ఎలాంటి అడ్డంకులు రాలేదని వివరించారు. డీఎస్సీ నిర్వహణలో ప్రతీది పద్ధతి ప్రకారమే జరిగిందని మరోసారి కోన శశిధర్ గుర్తు చేశారు.

"డీఎస్సీ దరఖాస్తు సమయంలోనే అన్ని సర్టిఫికెట్లను అప్లోడ్ చేయాలని చెప్పాం. వేర్వేరుచోట్ల చదవడం వల్ల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ సమయంలో చూపిస్తామని అభ్యర్థించారు. మరికొందరు అభ్యర్థులు ఈ నిబంధన సడలించాలని కోరడంతో మార్చాం. సర్టిఫికెట్ వెరిఫికేషన్కు 1:3 నిష్పత్తిలో అభ్యర్థులను పిలిచాం. స్పోర్ట్స్, డిసేబిలిటీ, మహిళలు, ఎక్స్సర్వీస్మెన్లకు హారిజాంటల్ కోటా అమలు చేశాం. హారిజాంటల్ రిజర్వేషన్ల వల్ల కొందరు మెరిట్ అభ్యర్థులకు పోస్టు రాలేదు. అర్హత ఉన్నవాళ్లను ఎవరినీ పక్కన పెట్టలేదు. డీఎస్సీ నిర్వహణలో ప్రతీది పద్ధతి ప్రకారమే జరిగింది". - కోన శశిధర్, విద్యా శాఖ కార్యదర్శి

# కోస్తాజిల్లాల్లే వైసీపీ టార్గెట్

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కాపు సామాజిక వర్గం మరోసారి ప్రధాన చర్చగా మారుతోంది. ముఖ్యంగా జనసేన పార్టీ ఏర్పాటైన తర్వాత కాపు వర్గంలో రాజకీయంగా కొత్త మార్పులు కనిపించాయి. పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పై ఉన్న అభిమానంతో పాటు తమ సమస్యలను ప్రస్తావించే వేదికగా జనసేనను భావించే వారు ఎక్కువగా కనిపిస్తున్నారు. ఈ కారణంగా గత కొన్నేళ్లుగా కాపు వర్గం పెద్ద ఎత్తున జనసేనకు మద్దతుగా నిలుస్తోందనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో ఉంది. ఈ పరిస్థితి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి రాజకీయంగా సవాలుగా మారిందనే చర్చ కొనసాగుతోంది. కాపు వర్గం ఒకే దిశలో నిలిస్తే భవిష్యత్ ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ వర్గాన్ని రాజకీయంగా తటస్థంగా మార్చేందుకు వైసీపీ వ్యూహాలు సిద్ధం చేస్తోందనే ప్రచారం జరుగుతోంది. ఇటీవల వరకు కూటమి రాజకీయాలపై వైసీపీ నేతలు తీవ్ర విమర్శలు చేశారు. తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ మధ్య విభేదాలు వస్తాయని సోషల్ మీడియా వేదికలతో పాటు బహిరంగ సభల్లో కూడా వ్యాఖ్యలు వినిపించాయి. అయితే పవన్ కళ్యాణ్ మాత్రం కూటమి కొనసాగుతుందని, వ్యక్తులు మారినా లక్ష్యం మారదని స్పష్టం చేశారు. దీంతో కూటమిలో చీలికలు సృష్టించే ప్రయత్నాలు ఫలించలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితుల్లో ఇప్పుడు కాపు వర్గాన్ని మళ్లీ ఉద్యమాల దిశగా తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతున్నాయనే వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కాపు రిజర్వేషన్లు, సామాజిక హక్కులు, రాజకీయ ప్రాధాన్యత వంటి అంశాలను మళ్లీ ప్రస్తావనలోకి తీసుకురావాలనే ఆలోచన కొంతమంది నేతల్లో ఉందని చెబుతున్నారు. 2014 నుంచి 2019 మధ్య కాలంలో కాపు ఉద్యమం రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద చర్చగా నిలిచింది. ఆ సమయంలో రిజర్వేషన్ల కోసం ఆందోళనలు



కూడా జరిగాయి. అయితే తర్వాత పరిస్థితులు మారిపోయాయి. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాపు ఉద్యమం నెమ్మదించింది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ తమ తరపున పోరాడతారనే నమ్మకం కాపు వర్గంలో ఉందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఇదే అంశం ఇప్పుడు వైసీపీకి ఇబ్బందిగా మారిందనే ప్రచారం కూడా జరుగుతోంది. దీంతో కాపు వర్గంలో మళ్లీ భిన్న అభిప్రాయాలు వచ్చేలా చేయాలని కొందరు ప్రయత్నిస్తున్నారనే చర్చ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. క్షేత్రస్థాయిలో కొన్ని వర్గాలతో చర్చలు జరుగుతున్నాయనే వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై అసంతృప్తి పెంచేలా ఉద్యమాలను ప్రోత్సహించే వ్యూహం అమలు చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అయితే ఈ ప్రచారాలపై అధికారికంగా ఎలాంటి స్పష్టత లేదు. కానీ కాపు వర్గం రాజకీయంగా ఎటు వైపు నిలుస్తుందన్నది భవిష్యత్ ఎన్నికల్లో కీలక అంశంగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో కాపు ఓటు బ్యాంక్ చుట్టూనే అనేక వ్యూహాలు

## 'తెలుగువారు ఎక్కడ ఉన్నా తెలుగుజాతి ఒక్కటే

-మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. అలాంటిది వీళ్లు గొడ్డలితో ఎలా రాజకీయాలు చేస్తారని ప్రశ్నించారు. హత్య రాజకీయాలు చేసిన వారు రాష్ట్రాన్ని పరిపాలించవచ్చు? కానీ బాధితులు మాత్రం జిల్లా రాజకీయాలు చేయకూడదన్నట్లుగా? వీరి సిద్ధాంతం ఉందని విమర్శించారు. వివేకా హత్య కేసులో సునీత పోరాటంలో న్యాయం ఉందన్నారు. తన తండ్రిని ఎవరు చంపారో తెలుసుకునే హక్కు ఆమెకు ఉందని తెలిపారు. సునీత పోరాటం కారణంగానే ఇప్పటికీ వివేకా హత్య కేసు సజీవంగా ఉందని చెప్పారు. నేటి తరానికి కూడా వీళ్లు హత్య రాజకీయాలు తెలుస్తున్నాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

అంతకుముందు చంద్రబాబు ప్రాంతీయ కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. అబద్ధాలతో మైండ్ గేమ్ ఆడే గొడ్డలి పార్టీ పట్ల పూర్తి అప్రమత్తంగా ఉంటూ, వారి కుట్రలను సమర్థంగా తిప్పికొట్టాలని దిశానిర్దేశం చేశారు. ప్రాంతీయ కోఆర్డినేటర్లు తమ తమ నియోజకవర్గాల పరిధిలోని క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జగన్ కుటిల రాజకీయాలను క్షేత్రస్థాయిలో ఎక్కడికక్కడ ఎండగట్టాలని చంద్రబాబు స్పష్టంచేశారు.

ఆ వ్యాఖ్యలు సరికాదు : ఏపీతో పాటు ఈసారి తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మహానాడు బాగా జరిగిందని నేతలు, చంద్రబాబుకు వివరించారు. మహానాడు కార్యక్రమంలో తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు బక్కని నర్సింహులు చేసిన వ్యాఖ్యలు సరికాదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఎంతో చరిత్ర, నేపథ్యం ఉన్న ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని చంద్రబాబు హితవు పలికారు.

'తెలుగువారు ఎక్కడ ఉన్నా తెలుగుజాతి ఒక్కటే. ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడకూడదు. తెలుగుదేశం పార్టీ పుట్టిందే తెలంగాణ గడ్డపై అని, తెలంగాణలో ఇప్పటికీ బలమైన క్యాడర్ ఉంది. టీడీపీ ఆవిర్భావం తరువాత తెలంగాణలో సామాజిక న్యాయం, అభివృద్ధికి బాటలు పడ్డాయి. తెలంగాణలో ఉత్సాహంగా మహానాడు నిర్వహించడంపై పార్టీ శ్రేణులకు అభినందనలు. మహానాడులో ఆమోదించిన 33 శాతం మహిళా రిజర్వేషన్ల అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి' అని చంద్రబాబు నేతలకు దిశానిర్దేశం చేశారు. 'పునర్విభజన, మహిళ బిల్లులను విడదీసి చూడాల్సిన అవసరం లేదు. ఈ రెండు బిల్లులు కలిపి వస్తేనే నారీమణులకు న్యాయం జరుగుతుంది. ఈ రెండు బిల్లులు దేశ రాజకీయాల్లో పెను మార్పులు తీసుకొస్తాయి. తెలుగుదేశం ప్రకటించిన మహిళలకు 33 శాతం రిజర్వేషన్ దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడూ అన్ని పార్టీలు కూడా స్వాగతించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అతివలకు మొదటి నుంచి టీడీపీ అండగా ఉంది. నియోజకవర్గాల పునర్విభజనలో 2011 జనాభా లెక్కలైనా, తాజా జనాభా లెక్కలైనా దక్షిణాదికి నష్టం. అందుకనే ఉన్న స్థానాలను 50 శాతం పెంచితే న్యాయం జరుగుతుంది. దీనివలన ఎవరికి నష్టం ఉండదని' చంద్రబాబు స్పష్టంచేశారు.

**చంద్రబాబును కలిసిన ఆశావాహులు**

త్వరలో నాలుగు రాజ్యసభ స్థానాలకు నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ క్రమంలో రేస్లో ఉన్న ఆశావాహులు చంద్రబాబును కలిసి తమకు అవకాశం పరిశీలించాలని కోరారు. ఉండవల్లి క్యాంపు కార్యాలయంలోనూ, సచివాలయంలోనూ, పార్టీ కేంద్ర కార్యాలయంలో ఇలా ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ చంద్రబాబు, లోకేశ్?ను కలిసి రాజ్యసభలో తమకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఇలా గత రెండు రోజుల్లో వర్ల రామయ్య, కంభంపాటి రామ్మోహన్ రావు, రెడప్పగారి శ్రీనివాసరెడ్డి, టీడీ జనార్ధన్, చింతకాయల విజయ్, తిప్పేస్వామి తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## రేపు ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాల్వలకు నీటి విడుదల

-మొదటిపేజీ తరువాయి

జిల్లాలో ఖరీఫ్--2026 పంట సీజన్కు సాగునీటి సరఫరాకు సంబంధించి చర్చలు జరిపి, తగిన నిర్ణయాలు తీసుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ సమావేశంలో పాల్గొని, తమ ఆందోళనలను వ్యక్తం చేస్తూ, తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతు కోసం రూ.148 కోట్ల నిధులను విడుదల చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ ఒక తీర్మానం ఆమోదించారు. గోదావరి నదిలో కాలుష్య నివారణ కోసం రూ.100 కోట్లు కేటాయించినందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్కు ధన్యవాదాలు తెలుపుతూ మరొక తీర్మానం చేశారు. అంతేకాకుండా గోదావరి నదిలో కాలుష్యాన్ని అరికట్టడానికి ప్రత్యేక కార్యాచరణ బృందాన్ని ఏర్పాటు చేసినందుకు ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ మరో తీర్మానాన్ని ఆమోదించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, రైతులు ముందస్తుగా విత్తన నాటకం పనులు చేపట్టాలని మంత్రి సూచించారు. 'ఎల్?నినో' ప్రభావం వల్ల వర్షపాతం లోటు ఏర్పడే పక్షంలో, తగినంత నీటి నిల్వలను నిర్ధారించడంపైనే ప్రధానంగా దృష్టి సారించి, దానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించినట్లు కూడా ఆయన పేర్కొన్నారు.

రెండు రోజుల క్రితం ఇక్కడికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఇక్కడి నీటి కాలుష్యాన్ని తగ్గించే విధంగా పంచాయతీ రాజ్ శాఖ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తరపున వంద కోట్లు రూపాయలు ఇస్తామని ప్రకటించినందుకు ధన్యవాదాలు. ప్రతి సంవత్సరం వచ్చే ప్రకృతి వైపరీత్యాల నుంచి రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటున్నాం. రేపటి నుంచి ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుంది. రైతన్నలందరూ నాట్లు వేసుకుని, పంట పండించుకోవడంతో పాటు సంక్షేమంగా ఉండాలని కోరుకుంటున్నాం.

"జూన్ 1 నుంచి అక్టోబర్ 31 వరకు ఖరీఫ్ సీజన్కు నీటిని విడుదల చేసి, ముందుగానే నీటిని అందించడం ద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా చేయాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి ఒక నెల ముందుగానే ఈ నీటి విడుదల గురించి రాష్ట్ర వ్యాప్తంగా నిర్ణయం తీసుకున్నారు. గోదావరి బ్యారేజ్కు సంబంధించిన ఇటువైపు వస్తున్న 84 వేల ఎకరాలు, అలాగే అటువైపు ఏలూరు డివిజన్ కింద వచ్చే 45 వేల ఎకరాల ఆయకట్టుకు సంబంధించిన నీటిని వదలాలని, ఆ తర్వాత ఇతర ఆయకట్టలకు ఫేజ్ మేనేజ్మెంట్ ప్రకారం నీటిని వదలాలని నిర్ణయించడం జరిగింది. మంచినీటి ఎద్దడి లేకుండా ఉన్నట్లయితే, రేపట్నుంచే నీటి విడుదల కార్యక్రమాన్ని చేపట్టాలనే ఆలోచన ఉంది. కరువు కాటకాలతో ఉన్న ప్రాంతాలను సస్యశామలం చేసిన కాటన్ బ్యారేజీ బాగోగులను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పుడు ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఈ బ్యారేజీని రిపేర్ చేయాలి. రైతులకు ఈ బ్యారేజీ ద్వారా పూర్తిగా లాభం చేకూరాలనే ఆలోచనతో రూ. 148 కోట్లు విడుదల చేసినందుకు గోదావరి జిల్లాలకు చెందిన ప్రజా ప్రతినిధులే కాకుండా అందరం కూడా ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం."- కందుల దుర్గేష్, మంత్రి

## కార్యకర్తలతోనే జగన్ ఫేస్ టూ ఫేస్

**విజయవాడ :** వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎందుకు ఓటమి పాలు అయ్యామో గురించించారు. పార్టీని సొంతం అనుకుని తమ ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా 2019 ఎన్నికల్లో పనిచేసిన కార్యకర్తలు 2024 నాటికి పూర్తిగా గాలికి వదిలేశారు అన్నది బాగా ప్రచారంలో ఉంది. అందులో నిజం ఉందని వైసీపీ హైకమాండ్ కూడా భావిస్తోంది. అందుకే జగన్ కార్యకర్తలకు వైసీపీ 2.0 ప్రభుత్వంలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని ఇప్పటిదాకా చెబుతూ వస్తున్నారు. ఇపుడు ఆయన నేరుగా ప్రతీ నియోజకవర్గంలోని కార్యకర్తలతో నేరుగా భేటీ వేస్తారు అని ప్రచారం సాగుతోంది. అది ఎపుడూ ఏమిటి అన్నది తెలియదు కానీ కార్యకర్తలతో అధినేత ముఖా ముఖీ సమావేశం అవుతారు అని అంటున్నారు. వైసీపీ ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంచార్జిలను నియమించింది. అక్కడ నుంచి మునిసిపాలిటీలు, మండలాలు, గ్రామాలు వార్డులు ఇలా బూత్ లెవెల్ దాకా కమిటీలు ఏర్పాటు చేయాలని పార్టీ ఆదేశించింది. ప్రస్తుతం ఆ ప్రక్రియ అయితే జోరుగా సాగుతోంది అని అంటున్నారు. ఇది పూర్తి కాగానే ప్రతీ కార్యకర్తకు పార్టీ తరఫున ఐడెంటిటీ కార్డు ఇస్తారని అంటున్నారు. ఆ విధంగా కార్యకర్తలు ఈ ఐడెంటిటీ కార్డుల ద్వారా నేరుగా జగన్ తో మమేకం అయ్యేలా పార్టీ నిర్మాణం చేపడుతున్నామని నేతలు చెబుతున్నారు పార్టీలో కమిటీలు పూర్తి చేసిన తరువాత పనిచేసే వారికే పదవులు అన్న విధానాన్ని అమలు చేస్తారని అంటున్నారు. అలాగే వారి యోగ క్షేమాలు అధినాయకత్వం పట్టించుకుంటూ ఎప్పటికప్పుడు నేరుగానే వారితో కనెక్ట్ అయ్యేలా ఒక వ్యవస్థను రూపొందిస్తున్నారు అని అంటున్నారు. ఇక జగన్ జిల్లాల పర్యటనలు ఉంటాయని చెబుతున్నారు. దాంతో జిల్లాల పర్యటనలో కార్యకర్తలతో ఆయన భేటీలు అవుతారని

# కాంగ్రెస్ పార్టీ ఓబీసీ కాంగ్రెస్ రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశం

పాల్గొన్న శౌంఠి నాగరాజు

**అమరావతి,మే 30 (మీ వార్త ప్రతినిధి)** నేషనల్ కోఆర్డినేటర్ ఓబీసీ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ ఆంధ్ర ప్రదేశ్ రుద్ర సంతోష్ ఇన్ ఛార్జ్ త్వరలోనే రాష్ట్రస్థాయి ఓబిసి మహాసభ ఏర్పాటు - ఢిల్లీ నుండి రానున్న పెద్దలు షర్మిల నాయకత్వంలో బలపడుతున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ,రాష్ట్రంలో ఓబీసీ డిపార్ట్మెంట్ ముందంజు సంతోషకరం - నేషనల్ కోఆర్డినేటర్ రుద్ర సంతోష్ కుమార్ అన్నారు ,బీసీలను మోసం చేసిన బీజేపీకి 2029లో ప్రజలే గుణపాఠం చెబుతారు -- కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ హెచ్చరిక అని శౌంఠి నాగరాజు రాష్ట్ర ఓబీసీ కాంగ్రెస్ చైర్మన్ పేర్కొన్నారు

దేశ రాజకీయ చరిత్రలో బీసీలు, రైతులు, కార్మికులు, చేనేత కార్మికులు, చిన్న వ్యాపారులు, యువత, మహిళలు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. కానీ గత 12 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బీసీల అభివృద్ధి పేరుతో ఎన్నో హామీలు ఇచ్చి, ఆచరణలో మాత్రం వారిని తీవ్రంగా నిరాశపరిచిందని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ డిపార్ట్మెంట్ తరపున మేము ప్రజలకు తెలియజేస్తున్నామని .2014లో అధికారంలోకి వచ్చినప్పుడు “సబ్కా సాథ్ -- సబ్కా వికాస్” అంటూ అందరికీ సమాన న్యాయం చేస్తామని చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ , బీసీలకు రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఈ 12 సంవత్సరాల కాలంలో బీసీలకు లభించిన ప్రయోజనాల కంటే ప్రచారం ఎక్కువగా కనిపించింది.దేశంలో బీసీల అసలు జనాభా ఎంత ఉందో తెలుసుకునేందుకు కుల గణన చేపట్టాలని అనేక రాజకీయ పార్టీలు, సామాజిక సంఘాలు, మేధావులు ఎన్నో సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నాయి. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తూ వచ్చింది. బీసీల జనాభా, వారి సామాజిక-ఆర్థిక పరిస్థితులపై పూర్తి సమాచారం లేకుండా వారి అభివృద్ధికి సరైన ప్రణాళికలు ఎలా రూపొందిస్తారని మేము ప్రశ్నిస్తున్నాం.ఇంకోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా ప్రైవేటీకరణ చేయడం వల్ల లక్షలాది ఉద్యోగ అవకాశాలు తగ్గిపోయాయి. ప్రభుత్వ ఉద్యోగాలే బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మరియు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం అందించే ప్రధాన మార్గం. కానీ ప్రభుత్వ రంగాన్ని బలహీనపరచడం ద్వారా రిజర్వేషన్ల అవకాశాలు కూడా క్రమంగా తగ్గిపోతున్నాయనే ఆందోళన ప్రజల్లో పెరుగుతోంది.

దేశ యువత పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. ప్రతి సంవత్సరం కోట్లాది మంది యువకులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. చదువుకున్న యువతకు స్థిరమైన ఉపాధి లేకపోవడం, పోటీ పరీక్షల నిర్వహణలో వివాదాలు, నియామకాలలో ఆలస్యం వంటి సమస్యలు వారి భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్నాయి.

రైతుల పరిస్థితి కూడా భిన్నంగా లేదు. ఎరువులు, విత్తనాలు, డీజిల్, విద్యుత్ ఖర్చులు పెరిగిపోయాయి. పంటలకు గిట్టుబాటు ధరలు లభించక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. చేనేత కార్మికులు, కమ్మరి,




కుమ్మరి, వడ్రంగి, నాయీబ్రాహ్మణ, మత్స్యకారులు, గౌడలు, యాదవులు, రజకులు, విశ్వబ్రాహ్మణులు వంటి సంప్రదాయ వృత్తులపై ఆధారపడిన కుటుంబాలు జీవనోపాధి కోసం తీవ్రంగా పోరాడుతున్నాయి.బీజేపీ ప్రభుత్వం ప్రజల అసలు సమస్యలైన నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతు సంక్షోభం, సామాజిక న్యాయం వంటి అంశాలపై సమాధానం చెప్పకుండా మతాన్ని, భావోద్వేగాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ప్రజల మధ్య ఐక్యతను పెంచాల్సిన ప్రభుత్వాలు విభజన రాజకీయాలకు దూరంగా ఉండాలని మేము కోరుతున్నాం.దేశ ప్రజలు ఇప్పుడు వాస్తవాలను అర్థం చేసుకుంటున్నారు. ప్రచారానికి, వాస్తవ అభివృద్ధికి మధ్య ఉన్న తేడాను గుర్తిస్తున్నారు. గత 12 సంవత్సరాలుగా దేశ సంపద కొద్దిమంది కార్పొరేట్ వర్గాల చేతుల్లో కేంద్రీకృతమవుతుండగా, సాధారణ ప్రజల జీవన వ్యయం మాత్రం రోజురోజుకీ పెరుగుతోంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య కుటుంబాలపై అదనపు భారం మోపుతున్నాయి.

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ డిపార్ట్మెంట్ రాష్ట్రవ్యాప్తంగా బీసీల ఐక్యత కోసం పెద్ద ఎత్తున ఉద్యమాత్మక కార్యక్రమాలు చేపట్టబోతోంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 26 జిల్లాల్లో జిల్లా ఓబీసీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, నియోజకవర్గ చైర్మన్లు, నియోజకవర్గ వైస్ చైర్మన్లు, మండల చైర్మన్లు, మండల వైస్ చైర్మన్లు, మహిళా ఓబీసీ చైర్మన్లు, మహిళా ఓబీసీ వైస్ చైర్మన్లతో కూడిన బలమైన సంస్థాగత నిర్మాణం పూర్తయింది.రాబోయే రోజుల్లో గ్రామ కమిటీలు, వార్డ్ కమిటీలు కూడా పూర్తిచేసి రాష్ట్రంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి బీసీ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలతో అనుసంధానం చేయబోతున్నాం. బీసీల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, విద్యా అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు, సామాజిక న్యాయం కోసం మరింత బలంగా పోరాటం చేయబోతున్నాం.రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి మార్గదర్శకత్వంలో ఓబీసీ డిపార్ట్మెంట్ రాష్ట్రవ్యాప్తంగా మరింత చురుకుగా పనిచేస్తుంది. ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ప్రజల మధ్యకు వెళ్లి బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై అవగాహన కల్పించాలి. ప్రజల సమస్యలను ప్రజల భాషలో ప్రజలకు వివరించాలి.మా లక్ష్యం కేవలం రాజకీయ అధికారం కాదు. సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం, బీసీల సాధికారత, యువతకు ఉపాధి, రైతులకు గౌరవప్రదమైన జీవితం, కార్మికులకు రక్షణ కల్పించే భారతదేశ నిర్మాణం. ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోంది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐసీసీ ఓబీసీ డిపార్ట్మెంట్ నేషనల్ కోఆర్డినేటర్ మరియు ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ రుద్ర సంతోష్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ డిపార్ట్మెంట్‌ను గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మరింత పటిష్టంగా నిర్మించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి జిల్లా, నియోజకవర్గ, మండల మరియు గ్రామ కమిటీలను తక్షణమే పూర్తి చేసి పార్టీని ప్రజల్లోకి మరింత బలోపేతంగా తీసుకెళ్లాలని నాయకులకు సూచించారు. త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ ఓబీసీ మహాసభ,నిర్వహించనున్నట్లు వెల్లడిస్తూ, ఆ సభకు ఢిల్లీ నుండి జాతీయ నాయకత్వంతో పాటు నేషనల్ చైర్మన్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ప్రముఖ కాంగ్రెస్ నాయకులు హాజరవుతారని తెలిపారు. దేశంలో ఓబీసీల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిజాయితీగా పోరాడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ గారేనని పేర్కొంటూ, “మాకు ఎంత జనాభా ఉందో మాకు అంత హక్కు, అంత వాటా” అనే రాహుల్ గాంధీ నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యరూపంలోకి తీసుకువస్తుందని స్పష్టం చేశారు. బీజేపీ ప్రభుత్వం ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించకుండా ఓబీసీలను మోసం చేసిందని విమర్శిస్తూ, రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ని దేశ ప్రధానమంత్రిగా చేయడం ద్వారా సామాజిక న్యాయం సాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా ఓబీసీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇస్తూ, ఓబీసీలందరూ రాజకీయ భేదాలు పక్కన పెట్టి ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. అలాగే స్థానికంగా కొన్ని రాజకీయ పార్టీలు బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ఓబీసీల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నాయని ఆరోపిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ డిపార్ట్మెంట్‌ను మరింత బలంగా నిర్మించేందుకు రాష్ట్ర నాయకత్వం సమిష్టిగా కృషి చేయాలని కోరారు.

చివరిగా, రాష్ట్రంలోని ప్రతి బీసీ నాయకుడికి, ప్రతి కార్యకర్తకు, ప్రతి యువకుడికి, ప్రతి మహిళకు మా పిలుపు --- ఐక్యంగా ముందుకు రండి. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను, సామాజిక న్యాయాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీతో కలిసి నడవండి. రాబోయే కాలంలో బీసీల శక్తిని దేశానికి చూపిద్దాం. ప్రజల సమస్యలపై పోరాడుదాం. ప్రజల గొంతుకగా నిలుద్దాం. సామాజిక న్యాయం కోసం, బీసీల గౌరవం కోసం, దేశ భవిష్యత్తు కోసం మరింత బలంగా ఉద్యమిద్దాం.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్వలి విజయవాడ నగర అధ్యక్షుడు నరహరిశెట్టి జనరల్ సెక్రెటరీ అడ్మిన్ ఇంచార్జ్ శివాజీ మాజీ అధికార ప్రతినిధి రాణి మేకల సతీష్ అలానే రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల ఓబిసి చైర్మన్లు 100 నియోజకవర్గాల నుండి నియోజకవర్గ చైర్మన్లు వైస్ చైర్మన్లు అలానే రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# బందర్ లో దొంగలు హల్ చల్.... జిల్లా ముఖ్య కేంద్రంలో డిఎస్పీని నియమించాలి..

సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ డిమాండ్

**మచిలీపట్నం మే 30( మీ వార్త ప్రతినిధి)** జిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నం లో పోలీస్ డిఎస్పి లేకపోవటం వలన పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనబడుతుందని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు.తక్షణమే బందరుకు డిఎస్పి ని నియమించాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి అనితకు విజ్ఞప్తి చేశారు. మచిలీపట్నంలో మెయిన్ రోడ్ లో రాధిక థియేటర్ పక్కన షాపులో తాళాలు పగలగొట్టి సుజాత మెటల్ స్టోర్ లో రాగి ఇత్తడి దొంగతనం జరిగింది అని బాధితులు పోలీస్ స్టేషన్ చుట్టు తిరుగుతున్న కేసు నమోదు చేయకపోవడం బాధాకరమని బాలాజీ అన్నారు. అదేవిధంగా జగన్నాథపురం లో మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం ఎదురు సందులో మోటర్ రిపేర్ షాప్ లో కూడా దొంగతనం జరిగిందని బాలాజీ తెలిపారు. మచిలీపట్నం నుండి పెడన వెళ్లే బైపాస్ రోడ్ లో పోలీస్ అధికారి ఇంటిలో నాలుగు లక్షల రూపాయలు ఖరీదు చేసే వైరును దొంగలు కత్తి నుంచి పోవడం పోలీస్ వ్యవస్థకే మాయని మచ్చని బాలాజీ అన్నారు. దొంగలు విచ్చలవిడిగా తిరగటం తో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని బాలాజీ అన్నారు. తక్షణమే జిల్లా ఎస్పీ జోక్యం చేసుకుని బందరులో నైట్ బీట్లు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, నగర సరిహద్దుల్లో రాత్రిపూట గస్తీ పెంచవలసిన అవసరం ఉందని బాలాజీ




అన్నారు. బందర్ లో కొత్తగా నిర్మించే గృహాలలో వస్తువులు తరచుగా దొంగలు ఎత్తుకోవడం జరుగుతుందని బాలాజీ తెలియజేశారు. బందర్లో రౌడీ షీటర్ లను, దొంగలను సస్పెక్టెడ్ షీట్ ఉన్నవారిని తక్షణమే పోలీస్ స్టేషన్లు కి పిలిపించి వారిపై ప్రత్యేక నిఘా ఉంచవలసిన అవసరం ఉందని బాలాజీ తెలియజేశారు. కోనేర్ సెంటర్ నుండి కోట వారి తుళ్ళ సెంటర్ వరకు గల రోడ్లో ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చేయడంలో వైఫల్యం చెందు తున్నారుఅని,అక్రమ పార్కింగ్ ల వలన ఉన్న నగర ప్రజలు తీవ ఇబ్బందులు పడుతున్నారని బాలాజీ తెలియజేశారు. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాల చౌదరి మంత్రివర్యులు కొల్లు రవీంద్ర నగర్ ప్రజల భద్రత పట్ల తగిన చర్యలు తీసుకోవాలని, ఎన్నో సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన సిగ్నల్ లైట్లు అమల్లోని తీసుకురావాలని కూడా బాలాజీ కోరారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారిని అవమానించిన వారిని అరెస్టు చెయ్యాలి.

**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, మే,30** నిన్న హైదరాబాద్ ప్రెస్ క్లబ్ నందు తెలంగాణ ఉద్యమకారుల ముసుగులో కొంతమంది మీడియా సమావేశం నిర్వహించారు. అందులో ప్రొఫెసర్ నాగేశ్వర్ మద్దతుదారులుగా, తెలంగాణా ఉద్యమకారులుగా ప్రాంతీయ విద్వేషాలు రేపేలా వాఖ్యలు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి తీవ్ర అవమానం చేశారు. ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ అమలాపురం జనసేన పార్టీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. అవమానించి, ప్రాంతీయ విద్వేషాలు లేపిన వారిని తక్షణమే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో రాష్ట్ర హ్యాండీ క్రాఫ్ట్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్డీఎస్ ప్రసాద్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ యాళ్ళ నాగ సతీష్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కల్వకొలను తాతాజీ, మాజీ కౌన్సిలర్ యేడిద శ్రీను, సుధా చిన్న, గండి స్వామి, డి ఎస్ ఎన్ కుమార్,




మోటూరి సూర్య కిరణ్ మరియు జనసేన పార్టీ నాయకులు.

# టీడీపీ కార్యాలయం లో ప్రజా దర్బార్

పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన మే 30(మీ వార్త ప్రతినిధి)** తోటమూల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ నిర్వహించారు .ప్రజల నుంచి పలు సమస్యల పై అర్జీలను స్వీకరించి ముఖ్యంగా గ్రామాల్లో నీటి సమస్య, రెవెన్యూ, విద్యుత్ సమస్యలు, తదితర అంశాలపై పలువురు అర్జీల రూపంలో వినతి చేశారు ప్రజా దర్బారులో ప్రజలు ఇచ్చిన అర్జీలు, ఫిర్యాదు పత్రాలను ఎమ్మెల్యే పరిశీలించి, పరిష్కరించ గల అర్జీల పై నిర్లక్ష్యం చేయకుండా, శ్రద్ధ వహించాలని సంబంధించిన శాఖ అధికారులకు సూచించారు ప్రజా దర్బార్ ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను బాధ్యతతో స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని రైతుల భూ సమస్యలపై వచ్చిన అర్జీల పట్ల ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా, రైతులకు ఇబ్బందులు లేకుండా వి.ఆర్.ఏ., వీఆర్వో స్థాయి నుంచి తహసిల్దార్ వరకు అందరూ వేగవంతంగా పరిష్కరించే జవాబుదారితనంగా ఉండాలని సూచించారు.

# చాలా సవంత్సరాలు తరువాత పూర్వ వైభోగం పిఠాపురం కుంతీ మాధవ స్వామి పుష్కరిని



**పిఠాపురం మే 30(మీ వార్త ప్రతినిధి )** పిఠాపురం పట్టణం లో ప్రాచీన దేవాలయం కుంతీ మాధవ స్వామి వారి దేవస్థానంనకు చెందిన పుష్కరిణిచాలా పవిత్రమైనది. ప్రతీ రోజు మాధవస్వామి వారి అభిషేకం నిమిత్తం అదే పుష్కరిణి నుండి నీరు తీసుకోనివెడతారు. అంత పవిత్రమైన పుష్కరిణి గత దశాబ్దాల కాలంగా చుట్టుపక్కల నివాసాల వారు, ఇతరులు చెత్త, ఇతర వ్యర్థాలు వేసి డంపింగ్ యార్డ్ గా తయారు చేశారు. గతంలో అనేక సార్లు అధికారులకు అర్జీలు ఇచ్చినా పట్టించుకున్న దాఖలాలు లేవు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పుష్కరిణి ప్రక్షాళన కార్యక్రమం చేపట్టడం హర్షించదగిన విషయం. పుష్కరిణిని ఆధునీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరుకుంటూ, పాడా పి .డి. మునిసిపల్ కమీషనర్ వారి సిబ్బందికి మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కొండేపూడి శంకరరావు, అల్లవరపు నగేష్ ధన్యవాదములు తెలియచేసారు. పుష్కరిణి ఆధునీకరణ దేవదాయ ధర్మదాయ నిధులతో చేపట్టాలని, మునిసిపల్ సాదారణ నిధులు వినియోగించడం పైన మన ఊరు మన బాధ్యత సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు.

# శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ని దర్శించుకున్న కృష్ణా జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు గూడవల్లి




**శ్రీశైలం మే 30 (మీ వార్తా ప్రతినిధి)** కృష్ణాజిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం కృష్ణాజిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గూడవల్లి కృష్ణార్జునరావు శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ వద్ద విలేకరులతో మాట్లాడుతూ వేసవి కాలం అయినప్పటికీ భక్తుల రద్దీతోఉన్న శ్రీశైల మల్లికార్జున స్వామి ఆలయ ఈవో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అనేక రకాల ఏర్పాట్లు చేసినారని, పిల్లలకు సమ్మర్ హాలిడేస్ తో ఆలయం రద్దీగా ఉన్నప్పటికీ దానికి అనుగుణంగా అనేక రకాల ఏర్పాట్లు చేశారని ట్రస్ట్ బోర్డ్ మరియుఆలయ ఈ ఓ.అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేతలు గుడిసె రాధాకృష్ణ, బత్తిన నాగభూషణం పిచ్చుక ప్రసాదరావు పాల్గొన్నారు.

# సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ

కార్మిక హక్కుల సాధనలో సిఐటియు చారిత్రక పాత్ర
జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ డిమాండ్

**కుక్కునూరు మే 30 (మి వార్తా ప్రతినిధి) :** కార్మికులకు అండ సిఐటియు జెండా అని సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ అన్నారు. సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం కుక్కునూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిసిసి కార్యాలయం ఎదుట, సుందరయ్య భవనం ప్రజా సంఘాల కార్యాలయం వద్ద, సంజయ్‌నగర్ కాలనీలోని సిఐటియు దిమ్మల వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ మాట్లాడుతూ 1970 మే 30న ఆవిర్భవించిన సిఐటియు గత 56 సంవత్సరాలుగా దేశ కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం నిరంతర పోరాటాలు సాగిస్తోందని తెలిపారు. ఎనిమిది గంటల పని విధానం, కనీస వేతనాలు, బోనస్, ఈపీఎఫ్, ఈఎస్ఐ, సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత వంటి హక్కుల సాధనలో సిఐటియు దేశవ్యాప్తంగా అనేక పోరాటాలకు నాయకత్వం వహించిందన్నారు. కార్మికులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి సిఐటియు నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం



అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను హరించే విధంగా ఉన్నాయని విమర్శించారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రంగాల కార్మికులకు జీవన వ్యయానికి అనుగుణంగా కనీస వేతనాలు కల్పించాలని, అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని కోరారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను తగ్గించి ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించాలని, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాల ద్వారా జరుగుతున్న కార్మిక దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం ఐక్య పోరాటాల ద్వారానే హక్కులను సాధించుకోగలదని, సిఐటియు జెండా కార్మికుల పోరాటాలకు, త్యాగాలకు ప్రతీక అని పేర్కొన్నారు. సిఐటియు మరింత బలోపేతం కావాలని, కార్మికులు పెద్ద సంఖ్యలో సంఘంలో చేరి పోరాటాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, షేక్ సలీం పాషా, కారం రమేష్,తిరోజుల సురేష్,నెర్రబోయిన సాయిరాం,కారం వెంకట్రావు,కాక కిషోర్,విక్రమ్,వెంకటేష్తదితరులు పాల్గొన్నారు.

# నరసాపురంలో ఘనంగా “ఆపరేషన్ క్లీన్ స్వీప్” కార్యక్రమం

**నర్సాపురం : మే 30మీ వార్తా జిల్లా ప్రతినిధి.** నరసాపురం పట్టణంలోని జానకి హాస్పిటల్ సమీపంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం “స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర” లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారీ పారిశుధ్య కార్యక్రమం “ఆపరేషన్ క్లీన్ స్వీప్” ను ఈరోజు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ , నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొని స్వయంగా పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొని పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు. స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శుభ్రత కార్యక్రమాలను నిర్వహిస్తూ స్వచ్ఛతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. “ఆపరేషన్ క్లీన్ స్వీప్” ద్వారా ప్రతి పౌరుడిలో పరిశుభ్రత పట్ల బాధ్యత పెంపొందించడమే లక్ష్యమని అన్నారు. పరిశుభ్రమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పరిసరాలను శుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు.అనంతరం పొత్తూరి రామరాజు మాట్లాడుతూ, పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రజలు చురుకుగా భాగస్వాములు కావాలని కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లో మాత్రమే వేయడం ద్వారా పరిశుభ్రమైన నరసాపురం నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామరెడ్డి, నరసాపురం ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, జనసేన పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ వలవల నాని, ఏఎంసీ వైస్ చైర్మన్ గంగాధర్ ,రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పాలూరి నరసింహారావు బాబ్జీ, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొలచన శ్రీ పద్మ, భూపతి నరేష్, గంట కృష్ణ, తోట అరుణ ,అంబటి అరుణ, కోప్పడ కృష్ణవేణి, బొమ్మిడి సూర్య కుమారీ





కృష్ణమూర్తి మరియు జనసేన, టిడిపి,బీజేపీ, పార్టీల నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీరంగపట్నం బురద కాలువ సమస్యపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ముందస్తు చర్యలు

రైతులకు పంట నష్టం రాకుండా కాలువ పూడికతీత పనులకు ఆదేశం
కాలువ సమస్యపరిష్కారానికి జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్ తో భేటీ.

**కోరుకొండ మే 30 (మీ వార్త ప్రతినిధి)** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం శ్రీరంగపట్నం, అచ్చుతాపురం గ్రామాల మధ్య ఉన్న పొలాల మధ్యలో నుండి వచ్చే బురద కాలువకు మధ్యలో”కురుడు” సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు, రైతులకు పంట నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టేందుకు రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులుబత్తుల బలరామకృష్ణ రంగంలోకి దిగారు.కోరుకొండలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శ్రీరంగపట్నం రైతులతో ఆయన శనివారం ఒక ముఖ్యమైన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తమ ప్రాంతంలో బురద కాలువ కారణంగా ఎదుర్కొంటున్న సమస్యలను, కాలువ పూడికలు పేరుకుపోవడం వల్ల పంట పొలాలకు జరుగుతున్న నష్టాన్ని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణదృష్టికి రైతులు తీసుకువచ్చారు.రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ, వ్యవసాయానికి, రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. శ్రీరంగపట్నం బురద కాలువ సమస్య తీవ్రతను గుర్తించామని, వర్షాకాలం పంటల సీజన్ ప్రారంభం కాకముందే ముందస్తు జాగ్రత్తగా





కాలువ మరమ్మత్తుల కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ విషయంపై జిల్లా జాయింట్ కలెక్టర్ మేఘ స్వరూప్ ని కలిసి శ్రీరంగపట్నం గ్రామంలో బురద కాలువ సమస్యను తక్షణమే పరిష్కరించాలని దానికి సంబంధించినటువంటి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.కాలువలో నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారిన బురద, గుర్రపుడెక్క పూడికలను తక్షణమే తొలగించడానికిపూడికతీతలు చేయించడానికి అవసరమైన యంత్రాలను, సిబ్బందిని రంగంలోకి దించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పంటలు చేతికి వచ్చే సమయానికి లేదా భారీ వర్షాలు కురిసే సమయానికి కాలువ పొంగి పొర్లకుండా, రైతులకు ఎలాంటి పంట నష్టం వాటిల్లకుండా ముందస్తుగానే కాలువ గట్లను బలపరచడం, మరమ్మత్తులు చేయడం వంటి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. సాగునీటి సరఫరాలో కానీ, డ్రైనేజీ వ్యవస్థలో కానీ రైతులకు క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని, అధికారులు నిరంతరం పనులను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఈ సమస్యకు త్వరలోనే పూర్తి పరిష్కారం లభిస్తుందని, భవిష్యత్తులో శ్రీరంగపట్నం రైతులకు కాలువ తాలూకు ఏ చిన్న సమస్య రాకుండా ముందస్తు రక్షణ చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.తమ సమస్యపై తక్షణమే స్పందించి, ముందస్తు చర్యలకు ఆదేశాలు జారీ చేసినందుకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో శ్రీరంగపట్నం పరిధిలోని పలువురు రైతు ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బత్తుల పనితీరును ఆకాంక్షించిన పలువురు ఎస్సీ ఎస్టీ సభ్యులు జనసేన పార్టీలో చేరిక



**కోరుకొండ మే 30 (మీ వార్త ప్రతినిధి)** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పనితీరును ఆకాంక్షించిన పలువురు ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ముఖ్య నాయకులు శనివారం కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చేతుల మీదుగా పార్టీ కండువాలు వేయించుకొని జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే భత్తులు బలరామకృష్ణ శుభాకాంక్షలు తెలిపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ ఆశయాలు పార్టీ ప్రణాళికలకు ఆకర్షితులై ముఖ్య నాయకులు పార్టీలో చేరడం చాలా సంతోషకరమన్నారు. సామాజిక న్యాయం ప్రతి ఒక్కరి సంక్షేమం ధ్యేయంగా జనసేన



పార్టీ కృషి చేస్తుందని, కొత్త నాయకుల చేరికతో మండలంలో పార్టీ మరింత బలపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.పార్టీలో చేరిన ముఖ్య నాయకులు,జిల్లా ప్రెసిడెంట్ తూరపాటి వెంకటేశులు,జిల్లా వైస్ ప్రెసిడెంట్ చెన్నూరి రామస్వామి, జిల్లా సెక్రటరీ వానరాశి యాదగిరి,జిల్లా సెక్రటరీరామిశెట్టి గణేష్ , దివాన్ చెరువు ప్రెసిడెంట్ తూరపాటి గణపతి, సెక్రటరీ వానరాశి యాదగిరి, కోరుకొండ ప్రెసిడెంట్ తూరపాటి లోవరాజు, కోరుకొండ సెక్రటరీ పేర్ల రాంబాబు , ముఖ్య నాయకులు తూరపాటి వెంకన్న, వానరాశి వెంకటేశులు, చెన్నూరి గన్నియ్య, చెన్నూరి రామస్వామి, తూరపాటి గణపతి, పేర్ల శ్రీను, వానరాశి సుధాకర్ , వానరాశి శ్రీను, కళ్యాణం నూకరాజు, కడమంచి రాజు, పేర్ల పాపారావు, వానరాశి లోవరాజు, చెన్నూరి వెంకటరమణ, వానరాశి ఈశ్వరావు, వానరాశి పెంటయ్య, వానరాశి వెంకటస్వామి, చెన్నూరి రాజు,తూరపాటి దుర్గారావు, చెన్నూరి మారిడియ్య, కడవంచి సాయి, కళ్యాణి నగేష్, తూరపాటి వెంకటేశులు, దేవరపల్లి వెంకన్న, మొర్తి పెద్దరాయుడు, దేవరపల్లి పోసియ్య , ప్రసాదం శంకరం, తూరపాటి లోవరాజు, కళ్యాణం కృష్ణ, ప్రసాదం రాజు , రామిశెట్టి గణేష్ , పేర్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

ఎస్ఐ సాంబశివరావు



**పుల్లల చెరువు, మే 30 ( మీ వార్త )** రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాలను తగ్గించడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తన విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని పుల్లల చెరువు ఎస్ఐ సాంబశివరావు సూచించారు. అమ్మ మనకు జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మనిస్తుంది అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాంబశివరావు మాట్లాడుతూ 35 ద్విచక్ర వాహనాలకు ఈ చలాన వేసినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో నిర్లక్ష్యం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన కారణంగా అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడు తలకు బలమైన గాయాలు తగలకుండా కాపాడేది హెల్మెట్ మాత్రమేనని చెప్పారు. చిన్నపాటి ప్రమాదం అయినా హెల్మెట్ లేకపోతే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేశాయని తెలిపారు. అయినప్పటికీ కొంతమంది యువకులు, వాహనదారులు నిబంధనలను పట్టించుకోకుండా హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల కేవలం జరిమానాలు తప్పించుకోవడమే కాకుండా ప్రాణాలను సైతం రక్షించుకోవచ్చని వివరించారు. ప్రయాణ సమయంలో వాహనదారుడితో పాటు వెనుక కూర్చునే వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, అతివేగంగా ప్రయాణించడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నాయని పేర్కొన్నారు. యువత తమ కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని కోరారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై మరింత అవగాహన కల్పించేందుకు పోలీసు శాఖ పలు కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, భద్రమైన ప్రయాణమే కుటుంబానికి ఆనందాన్ని అందిస్తుందని ఎస్ఐ సాంబశివరావు అన్నారు. హెల్మెట్‌ను కేవలం ఒక వస్తువుగా కాకుండా ప్రాణాలను కాపాడే రక్షణ కవచంగా భావించి ప్రతి ప్రయాణంలో తప్పనిసరిగా వినియోగించాలని ఆయన పిలుపునిచ్చారు.

# వృద్ధుల ఆశ్రమంలో ఎమ్మెల్యే అంజిబాబు పుట్టినరోజు వేడుకలు

50 మంది వృద్ధులకు భోజనం అందించిన ఎమ్మెల్యే అంజిబాబు సతీమణి సత్యవాణి

**భీమవరం : మే 30మీ వార్తా జిల్లా ప్రతినిధి.** భీమవరం వీరమ్మ పార్క్ సెంటర్ లోని ప్రేమాలయం వృద్ధుల ఆశ్రమంలో రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు పుట్టినరోజు సందర్భంగా శనివారం భీమావరపు సురేష్ కుమార్, భీమావరపు పెద్దిరాజు అధ్వర్యంలో 50 మంది వృద్ధులకు భోజనం అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే అంజిబాబు సతీమణి సత్యవాణి కేక్ కట్ చేసి వృద్ధులకు స్వయంగా భోజనం వడ్డించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్, గంగాధర్ తిలక్, ఫిరోజ్, చెరుకు తిరుపతిరావు, గంధం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.





# ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించాలి

కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ త్రిమూర్తులు సౌజన్యంతో ఇంటర్ విద్యార్థికి రూ 40 వేలు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం ; మే 30మీ వార్తా జిల్లా ప్రతినిధి.** పతిభ కలవారిని ప్రతిభావంతులను ప్రోత్సహిస్తే మరింత రాణిస్తారని, అటువంటి వారికి దాతలు అందిస్తున్న సహకారం అద్వితీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం కృష్ణదేవరాయ కళ్యాణ మండలంలో ఎమ్మెల్యే అంజిబాబు పుట్టినరోజు సందర్భంగా శనివారం ఆచంట కు చెందిన విద్యార్థి వీరవల్లి జ్ఞాన నాగ వర్షిణి కు రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ డా గంటా త్రిమూర్తులు సౌజన్యంతో రూ 40 వేలు ఉన్నత విద్యకు ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించారు. దాతలందిస్తున్న సహాయ సహకారాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని అన్నారు. కార్పొరేషన్ చైర్మన్ డా గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ ఆచంటకు చెందిన వీరవల్లి జ్ఞాన నాగ హర్షిణి పదో తరగతిలో 570 మార్కులతో ఉత్తమ ఫలితాలను సాధించిందని, ఉన్నత చదువుల నిమిత్తం రూ 40 వేలు సహకారం అందిస్తున్నామన్నారు. పేదరికంతో ఇబ్బందులు పడుతున్న ప్రతిభ కలిగిన విద్యార్థులకు మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థి తల్లి లోహిదాసు నాగ మల్లీశ్వరి, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డా. ఎన్. చి. నరసింహులు

పదవీ విరమణ సన్మాన సభ ఘనంగా నిర్వహణ



**మచిలీపట్నం మే 30(మీ వార్త ప్రతినిధి)** మచిలీపట్నంలోని జెడ్పీ కన్వెన్షన్ హాల్ జిల్లాలో పశుసంవర్ధక శాఖాధికారి డా. ఎన్. చి. నరసింహులు పదవీ విరమణ సన్మాన సభ ఘనంగా నిర్వహించబడింది. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది, పశువైద్యులు మరియు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు ఘన సన్మానం చేశారు.డా. నరసింహులు సుమారు 33 సంవత్సరాలపాటు పశు సంవర్ధక శాఖలో వివిధ హోదాలలో విశిష్ట సేవలందించి, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారిగా పదవీ విరమణ పొందారు. ఆయన సేవలను, క్రమశిక్షణను, అంకితభావాన్ని సభలో పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ సంచాలకులు డా. టి. దామోదర్ నాయుడు గారు, ఆంధ్రప్రదేశ్ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ సీఈఓ డా. ఎం. శ్రీనివాసరావు గారు హాజరై డా. నరసింహులు గారి సేవలను ప్రశంసించారు. శాఖ అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు, సహోద్యోగులు డా. నరసింహులు గారితో తమ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించి జ్ఞాపికలు అందజేశారు.జిల్లా పశు సంవర్ధక శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆప్యాయ వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## నిరుద్యోగుల గూర్చి మాట్లాడే అర్హత జగన్ కు లేదు

పశ్చిమగోదావరి జిల్లా తెలుగు యువత అధ్యక్షులు పసుమర్తి రామ్ లక్ష్మణ్



**తాడేపల్లిగూడెం మే 30 (మీ వార్త ప్రతినిధి)** జగన్ హయాంలో ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చేయకపోగా,ఒక్క డీఎస్సీ కూడా వేయలేదని అటువంటి జగన్ కు డీఎస్సీ పై మాట్లాడే అర్హత లేదని పశ్చిమగోదావరి జిల్లా తెలుగు యువత అధ్యక్షులు పసుమర్తి రామ లక్ష్మణ్ అన్నారు. జగన్ ఎన్ని కుట్రలు పన్నినా నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని పశ్చిమగోదావరి జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు పసుమర్తి రామ్ లక్ష్మణ్ అన్నారు. వెంకట్రామన్నగూడెం నుంచి డీఎస్సీపై వైసీపీ విమర్శలను ఖండిస్తూ శనివారం ఆయన ప్రకటన విడుదల చేశారు.జగన్‌కు ప్రజలకు మంచి చేయడం చేతకాదు కానీ చేసేవారిపై బురదచల్లడమే ఆయన పని అన్నారు.మెగా డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారని మండిపడ్డారు.సచివాలయ ఉద్యోగాల పేరుతో జగన్ అవినీతి చేశారని,అందరూ తనలానే ఉంటారనుకోవడం ఆయన అవివేకం" అని రామ్ లక్ష్మణ్ ధ్వజమెత్తారు.జగన్ హయాంలో ఒక్క డీఎస్సీ కూడా వేయకుండా నిరుద్యోగులను మోసం చేశారు. కూటమి ప్రభుత్వంలో ఎలాంటి అవినీతి లేకుండా 16 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. ఎంత విమర్శించినా కూటమి ప్రభుత్వం మళ్లీ డీఎస్సీ వేస్తుందన్నారు.జాబ్ క్యాలెండర్ అమలు చేసి నిరుద్యోగులకు ఉద్యోగం ఇవ్వడం గ్యారంటీ" అని ఆయన స్పష్టం చేశారు.

## ఇందుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం న్ని ఆకస్మిక తనిఖీ

డిస్టిక్ ఇమేజేషన్ అధికారి డాక్టర్ ప్రేమ్ చంద్



**మచిలీపట్నం మే 30(మీ వార్త ప్రతినిధి)** కృష్ణాజిల్లా లోని ఇందుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఐఓ డిస్టిక్ ఇమ్మనైజేషన్ అధికారి డాక్టర్ ప్రేమ్ చంద్, అటెండెన్స్ ఎఫ్ ఆర్ ఎస్, ఓ. పి. ఏ బి హెచ్ ఏ ఎయిడ్స్ మరియు ఐపి ఫార్మసీ రిజిస్టర్ తనిఖీ చేశారు అనంతరం, కాన్పులు ఎటువంటి మెడిసిన్ అందుబాటులో ఉన్నవి, ల్యాబ్ టెస్టులు గురించి ఇందుపల్లి పిహెచ్సిలో ఫెసిలిటీస్ ఎలా ఉన్నవి. కృష్ణాజిల్లాఇందుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన డి ఐ ఓ ప్రేమ చంద్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రోగులకు ఎలాంటి వైద్యం అందుతున్నది అని ఆరా తీశారు. వేసవికాలంలో రోగులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సాధారణ వ్యాధులపై పరీక్షలు చేసి వైద్య సలహాలు అందించినారు ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం లు డాక్టర్లు వైద్య సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్‌లో కమిషనర్ ఏసుబాబు ఆకస్మిక తనిఖీ

ప్రజలతో కలిసి టిఫిన్ చేసిన మున్సిపల్ కమిషనర్



**తాడేపల్లిగూడెం మే 30 (మీ వార్త ప్రతినిధి)** స్థానిక బ్రహ్మానంద రెడ్డి మార్కెట్‌లోని అన్న క్యాంటీన్‌ను మున్సిపల్ కమిషనర్ ఎం.యేసుబాబు కూటమి నాయకులతో కలిసి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.14వ వార్డులోని క్యాంటీన్‌కు చేరుకున్న కమిషనర్ స్థానికులు,సిబ్బందితో కలిసి అల్పాహారం చేశారు.క్యాంటీన్ పరిసరాలు, సర్వింగ్ కౌంటర్, కూర్చునే ఏర్పాట్లు, మంచినీటి సదుపాయాన్ని పరిశీలించారు. ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.అక్కడ టిఫిన్ చేస్తున్న వారితో మాట్లాడి భోజనం నాణ్యత, రుచి, వేడిగా వస్తుందా అని ఆరా తీశారు.మెనూ, సర్వీస్ టైమింగ్‌పై ప్రజలు ఇచ్చిన సూచనలను నోట్ చేసుకున్నారు. వీటిని సెంట్రల్ కిచెన్‌కు పంపి నాణ్యత మరింత పెంచుతామని హామీ ఇచ్చారా. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రతిష్టాత్మకంగా అన్న క్యాంటీన్లు నడుపుతోంది.రూ.5 కే నాణ్యమైన, వేడివేడి టిఫిన్, భోజనం ఇవ్వడమే మా టార్గెట్ అన్నారు.సెంట్రలైజ్డ్ కిచెన్ నుంచి వచ్చే ఆహార నాణ్యతను రోజూ మానిటర్ చేస్తున్నాం" అని కమిషనర్ యేసుబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, టిడిపి పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు, జనసేన నాయకుడు నీరుకొండ పండు,మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## శ్రీవాణి ట్రస్టు పథకం కింద నూతనంగా నిర్మిస్తున్న ఆలయాలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులు పంపిణీ



**కోరుకొండ మే 30 (మీ వార్త ప్రతినిధి)** తూర్పుగోదావరి జిల్లారాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలంలో పలు గ్రామాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో శ్రీవాణి ట్రస్టు పథకం కింద నూతనంగా నిర్మిస్తున్న ఆలయాలకు ఎమ్మెల్యే సిఫార్సు మేరకు మంజూరు అయిన చెక్కులను రాజానగరం నియోజవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణచేతుల మీదుగా శనివారం వారి కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులుకు అందచేయడం జరిగింది. దానిలో భాగంగానే మధురపూడి గ్రామంలో నిర్మిస్తున్నటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి రూ .4 లక్షల84 వేల736 రూపాయలు చెక్కును మధురపూడి గ్రామ ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అలాగేపాత మునగాల గ్రామంలో నిర్మిస్తున్నటువంటి శ్రీ విగ్నేశ్వర స్వామి ఆలయానికి 3,17,037రూపాయలచెక్కు, కొత్త మునగాల గ్రామంలో నిర్మిస్తున్నటువంటి శ్రీ విగ్నేశ్వర స్వామి ఆలయానికి 3,34,000రూ చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈకార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## పెండింగ్ జీతాలు తక్షణమే చెల్లించండి

ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. లక్ష్మణరావు డిమాండ్
నెలల తరబడి జీతం లేక పారిశుద్ధ్య కార్మికుల ఆకలి కేకలు
జూన్ మొదటి వారంలో 3 నెలల జీతం ఇస్తాం.పంచాయతీ కార్యదర్శి హామీ

**పెంటపాడు మే 30 (మీ వార్త ప్రతినిధి)** పెంటపాడు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు,ఇతర సెక్షన్ల కార్మికులకు పలు నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి.



దీంతో వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని తాడేపల్లిగూడెం ఏరియా ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.లక్ష్మణరావు ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ జీతాలపై కార్మికులతో కలిసి పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణతో చర్చించారు.ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ గ్రామం శుభ్రంగా ఉండాలని కార్మికులు రేయింబవళ్లు కష్టపడుతున్నారు. కానీ నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడం అన్యాయం. పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి" అని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కార్యదర్శి స్పందిస్తూ "జూన్ మొదటి వారంలో 3 నెలల పెండింగ్ జీతాలు చెల్లిస్తాం" అని హామీ ఇచ్చారు.

# లోకేష్ ఆలోచనతో మహానాడు సూపర్ హిట్.

టీడీపీ నియోజకవర్గం ఇంచార్జ్ వలవల బాబ్జి
ఎండను సైతం లెక్కచేయని పసుపు సైన్యం
డిజిటల్ మహానాడుకు భారీ స్పందన



**తాడేపల్లిగూడెం మే 30 (మీ వార్త ప్రతినిధి)**ఈనెల 27, 28 తేదీల్లో తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని 11 క్లస్టర్లలో నిర్వహించిన మహానాడు కార్యక్రమం లోకేష్ ఆలోచనలతో విజయవంతమైందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి,మరియు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జున రావు (బాబ్జి) తెలిపారు.శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి సందర్భంగా జరిగిన ఈ మహానాడు 11 క్లస్టర్లలో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య మహానాడు పండుగలా జరిగిందని బాబ్జి అన్నారు. 27న జెండా ఆవిష్కరణలు, 28న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు, కేక్ కటింగ్‌లతో గ్రామగ్రామాన ఘనంగా కార్యకర్తలు నిర్వహించారన్నారు.డిజిటల్ మహానాడు నిర్వహణ కష్టమైన పనే. ఎండల తీవ్రత ఉన్నా ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యకర్తలు వర్చువల్ మహానాడును తిలకించారన్నారు. టీడీపీ అంటే క్రమశిక్షణకు మారుపేరు అన్నారు.ఎక్కడా చిన్న సమస్య లేకుండా కార్యక్రమం జరగడం గర్వకారణం" అని బాబ్జి కొనియాడారు.యువనేత లోకేష్ ఆలోచనలతో ఈ డిజిటల్ మహానాడు సూపర్ హిట్ అయింది. చాలా సంతృప్తిగా ఉందన్నారు. భవిష్యత్తులో పార్టీ ఇచ్చే ప్రతి కార్యక్రమాన్ని ఇలాగే విజయవంతం చేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన 11 క్లస్టర్ ఇన్‌చార్జిలు, మండల, పట్టణ అధ్యక్షులు, గ్రామ, వార్డు, బూత్ ఇన్‌చార్జిలకు బాబ్జి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలకు కళ్లజోళ్లు పంపిణీ..



**ఆలమూరు, మే 30(మీ వార్త ప్రతినిధి )** ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్టు అధ్వర్యంలో పేదలకు ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు.ఆలమూరు ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్టు అధినేత, ఏజీపీ బూసి విద్యాప్రసన్న, కాకినాడ సత్యం స్టడీ సర్కిల్ అధినేత బూసి విద్యాసాగర్ల సంయుక్త అధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కళ్లజోళ్లు అవసరమైన వారిని గుర్తించి శనివారం 28 మంది రోగులకు ఏజీపీ విద్యా ప్రసన్న నివాసం వద్ద ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీడీవో ఏ రాజు చేతుల మీదుగా కళ్ళజోళ్ళు అందజేశారు. అలాగే చెన్నై విశ్వవిద్యాలయంలో బీటెక్ ఇంజనీరింగ్ చదువుకునే అయిధం శశాంక్ అనే విద్యార్థి ఉమెన్ డవలప్మెంట్ ట్రస్ట్ సేవ కార్యక్రమాలలో పాల్గొంటూ వేసవి సెలవులు కారణముగా ఈ ఉచిత కళ్ల జోళ్ల పంపినీ కార్యక్రమంలో పాల్గొని రోగులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఇంజినీరింగ్ చదువుకుంటూ సమాజంపట్ల సేవాభావం కలిగివుండడం చాలా సంతోషంగా ఉందని శశాంక్ ను ఏజీపీ విద్యాప్రసన్న అభినందించారు. అనంతరం ఎంపీడీవో ఏ రాజు మండలంలో చేస్తున్న సేవలను గుర్తించి ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ కార్య క్రమంలో ముప్పిరి వెర్రియ్య, బూసీ చిట్టి కుమార్,దిడ్డి రాము, సుఖి రాజు,బాబూరావు, న్యాయవాదులు కె.ధనరాజు, రాజశేఖర్ పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్ల గోడు విని చలించిపోయిన ఎమ్మెల్యే బొలిశెట్టి

లోడు దింపకపోతే తానే దింపుతానని సీడబ్ల్యూసీపై ఎమ్మెల్యే వార్నింగ్
రోజుల తరబడి పస్తులున్న డ్రైవర్లకు అన్నం పెట్టిన విప్



**తాడేపల్లిగూడెం మే (మీ వార్త ప్రతినిధి )** తెలంగాణ నుంచి మొక్కజొన్న లోడ్‌తో వచ్చి సీడబ్ల్యూసీ గోదాముల వద్ద రోజుల తరబడి పడిగాపులు కాస్తున్న లారీ డ్రైవర్ల దుస్థితి చూసి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ చలించిపోయారు.ఆయన శనివారం సిడబ్ల్యుసి గోదాములను సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ మొక్కజొన్న లోడ్‌తో వచ్చిన లారీలను దిగుమతి చేసుకోకుండా గోదాముల నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.దీంతో డ్రైవర్లు తిండీతిప్పలు లేక నానా అవస్థలు పడుతున్నారు.విషయం తెలుసుకున్న డ్రైవర్లు ఎమ్మెల్యే బొలిశెట్టిని కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు.సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సీడబ్ల్యూసీ గోదాముల వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.మార్కెట్ అధికారులతో మాట్లాడి "వెంటనే మొక్కజొన్న లోడ్ దింపాలని, లేకపోతే నేనే స్వయంగా దింపి డ్రైవర్లను పంపిస్తానన్నారు. దీవాళ్లను ఇబ్బంది పెట్టొద్దు" అని హెచ్చరించారు.భోజనం లేక ఇబ్బంది పడుతున్న డ్రైవర్లకు అక్కడికక్కడే ఎమ్మెల్యే బొలిశెట్టి భోజన ఏర్పాట్లు చేయించారు. "ఏ సమస్య వచ్చినా తనకు నేరుగా చెప్పండి" అని భరోసా ఇచ్చారు.
తమ బాధ చెప్పగానే ఎమ్మెల్యే గారు లోడు దింపించి, అన్నం పెట్టడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఆయన మంచితనానికి రుణపడి ఉంటాం" అని డ్రైవర్లు కృతజ్ఞతలు తెలిపారు

# దేవాలయాల్లో వరుస చోరీలకు పాల్పడుతున్న దొంగలను అరెస్ట్ చేసిన పాయకరావుపేట పోలీసులు ,,

బంగారు ఆభరణాలు, నగదు స్వాధీనం

**పాయకరావుపేట ,, మీ వార్త ప్రతినిధి,,**మే అనకాపల్లి, నర్సీపట్నం, తుని, పాయకరావుపేట, అచ్యుతాపురం తదితర ప్రాంతాల్లోని పలు దేవాలయాల్లో వరుస చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలు పాయకరావుపేట పోలీసులకు పట్టుబడ్డారు. వీరిపై ఇప్పటివరకూ వివిధ పోలీసు స్టేషన్లలో 25 కేసులు నమోదు అయ్యాయి. తాజాగా పాయకరావుపేటలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వీరిద్దరూ మరోసారి స్థానిక పోలీసులకు చిక్కారు. వీరి నుంచి బంగారు ఆభరణాలు, నగదు పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. శనివారం పాయకరావుపేట పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో నర్సీపట్నం ఎస్డీపిఓ పోతిరెడ్డి శ్రీనివాసరావు తెలియజేసిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... పట్టణంలోని కడిమి వారి వీధికి చెందిన గుద్దటి రాజు (28) మరియు మరొక బాల నేరస్తుడు జిల్లాల్లోని పలు దేవాలయాల్లో వరుసగా దొంగతనాలకు పాల్పడుతున్నారు. అనకాపల్లి, అచ్యుతాపురం, నర్సీపట్నం, తుని, పాయకరావుపేటలోని పలు దేవాలయాల్లో చోరీలకు పాల్పడుతున్న వీరిలో రాజుపై ఇప్పటివరకూ వివిధ పోలీస్ స్టేషన్లలో 21 కేసులు, బాల నేరస్తుడుపై 4 కేసులు నమోదయ్యాయి. ఇటీవల పాయకరావుపేట పట్టణంలోని దుర్గా నగర్ కాలనీలోని శ్రీ దుర్గాలమ్మ ఆలయం, అరట్లకోటలోని శ్రీ ఓరుగుంటాలమ్మ, శ్రీ కనక దుర్గమ్మ ఆలయాలు, పట్టణంలోని బృందావనం కాలనీలో గల శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాల్లో చోరీలకు పాల్పడిన వీరు మరోసారి స్థానిక పోలీసులకు పట్టుబడ్డారు. ఈ ఆలయాల్లో సుమారు 4,45,000/- విలువ గల ఆస్తి చోరీకి గురవగా సుమారు 2,89,520/- విలువ గల ఆస్తిని తిరిగి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. దుర్గా నగర్ కాలనీలోని దుర్గాలమ్మ గుడిలో సుమారు




3,00,000/- రూపాయలు విలువ గల రెండు తులాల బంగారం (3 జతల మంగళ సూత్రాలు, 1 బంగారు గొలుసు), 50,000/- రూపాయలు చోరీకి గురవ్వగా 2,00,000/- రూపాయలు విలువ గల 3 జతల బంగారు మంగళ సూత్రాలు స్వాదీనం చేసుకున్నామన్నారు. అరట్లకోట శ్రీ ఓరుగుంటాలమ్మ, శ్రీ కనకదుర్గమ్మ ఆలయాల్లోని హుండీల్లో సుమారు 5,000/- రూపాయలు నగదు చోరీకి గురవ్వగా 2,520/- రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అదేవిధంగా బృందావనం కాలనీలోని శ్రీ సుబ్రహ్మణ్యశ్వర స్వామి ఆలయంలో 90,000/- రూపాయలు విలువ గల 2 జతల బంగారు మంగళ సూత్రాలు (సుమారు 6 గ్రాములు) చోరీకు గురవ్వగా 87,000/- రూపాయలు విలువ గల 2 జతల బంగారు మంగళ సూత్రాలు (5,46 గ్రామలు) లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇటీవల 6 దేవాలయాల్లో జరిగిన దొంగతనాలను పాయకరావుపేట పోలీసులు చేదించారని తెలిపారు. గ్రామాల్లోని ఆలయాల భద్రతకు ఆయా అలయ కమిటీలు చర్యలు చేపట్టాలని తెలిపారు. దేవాలయాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన గుద్దటి రాజుపై పిడి యాక్టు నమోదు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు. ఈ కేసులను విజయవంతంగా చేదించేందుకు కృషి చేసిన సిఐ సాకేటి శంకరరావు, ఎస్ఐ జుత్తు పురుషోత్తం, హెడ్ కానిస్టేబుల్ ఎం వెంకట కిరణ్, కానిస్టేబుల్లు పొన్నాడ సతీష్, ఎస్ నారాయణరావు, డి చెంచయ్య, హోమ్ గార్డు ఎస్ కె ముస్కిన్ మదీనాలను ఎస్డీపిఓ శ్రీనివాసరావు అభినందించారు. నిందితులను పోలీసులు శనివారం యలమంచిలి కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ వీరికి రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు గుద్దటి రాజును యలమంచిలి సబ్ జైలుకు, బాల నేరస్తుడును విశాఖపట్నంలోని జువైనల్ హోమ్ కు తరలించారు.

గత సార్వత్రక ఎన్నికలు ముగిసిన కొద్ది రోజులకు యువ కాంగ్రెస్ శాసనసభ్యుడు ఒకరు నాకు తటస్థించారు. తమ నాయకుడు రాహుల్‌గాంధీకి ఐదు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. నేను ఇవ్వగల సలహా ఒక్కటే ఉన్నదని చెప్పాను: వయనాడ్ నుంచి లోక్‌సభకు ప్రియాంకగాంధీ పోటీ చేయకూడదు. నా యీ సలహాను నిర్లక్ష్యం చేస్తారని నిశ్చితంగా చెప్పగలను అని ముక్తాయించాను.

రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ఆయన నాయకత్వం పట్ల విశ్వసనీయతను పెంపొందించిందనడంలో సందేహం లేదు. ఆ యాత్రతో ఆయన ప్రజల మనిషిగా భాసించారు. అయితే సార్వత్రక ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌ను మళ్లీ ఒక కుటుంబ జమీగా అయిపోవడంతో భారత్ జోడో యాత్ర సత్ఫలితాలు వ్యర్థమైపోయాయి. ప్రియాంకగాంధీ వయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. తాను దక్షిణాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నానని, తన సోదరుడు ఉత్తరాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడని, తద్వారా తాము ఈ సువిశాల దేశాన్ని సమైక్యం చేస్తున్నామని ప్రియాంక వాగాడంబరం ప్రదర్శించారు. 2024 సార్వత్రక ఎన్నికలలో 99 సీట్లు గెలుచుకుని కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఆవిర్భవించడంతో రాహుల్ విధేయులు ఆయనను ప్రధానమంత్రి కాబోయే వ్యక్తి అని కీర్తించడం ప్రారంభించారు. దేశ రాజధాని న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న మేధావులు, పాత్రికేయులు కూడా ఆ కీర్తనతో ఏకీభవించారు. రెండు సంవత్సరాల తరువాత వెనుతిరిగి చూస్తే వారి ఆనందోత్సాహాలు తొందరపాటుతో కూడుకున్నవని అనిపిస్తోంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో కేవలం ఒకే ఒక్క రాష్ట్రం-- కేరళ--లో మాత్రమే కాంగ్రెస్ విజయం సాధించింది. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో కాంగ్రెస్ క్రమంగా వెనుకపడిపోతోంది. ఒకప్పుడు కాంగ్రెస్ ఏలుబడిలో ఉన్న గుజరాత్, మధ్యప్రదేశ్, హర్యానాలో బీజేపీ స్వతస్సిద్ధ పాలకపక్షంగా భాసిల్లుతోంది. కాంగ్రెస్ పతనాన్ని రాహుల్‌గాంధీ నిలువరించలేకపోతున్నారు. 2008లో కాంగ్రెస్ నాయకత్వాన్ని ఆయన లాంఛనంగా చేపట్టినప్పుడు దేశ వ్యాప్తంగా ఉన్న ఆ పార్టీ శాసనసభ్యుల సంఖ్య 1204 నుంచి ఇప్పుడు 676కి పడిపోయింది. రాహుల్‌గాంధీని స్వయంగా కలిసి మాటా మంతీ జరిపాను. ఆయనతో నేను ఉత్తర ప్రత్యుత్తరాలూ సాగించాను. జవహర్‌లాల్ నెహ్రూ మునిమనవడు సద్వర్తనుడు, సందేహం లేదు. ఈ కొద్ది పాటి పరిచయం కూడా లేకపోయినప్పటికీ ఆయన పట్ల నాకు అపార సానుభూతి ఉండేది. ఆయన లోనైన వ్యక్తిగత విషాదాలే ఆ సానుభూతిని కలిగించాయి. యాభై ఐదు సంవత్సరాల వయసులో ఉన్న రాహుల్ తన తల్లి సంకల్పసాధనకు ఒక సాధనంగా మిగిలిపోయాడు. సోనియాగాంధీ ఆదేశం మేరకే ఆయన రాజకీయాలలో ప్రవేశించారనే విషయంలో ఎవరికీ సందేహం లేదు. ఆమె చెప్పిన విధంగానే కాంగ్రెస్‌కు సారథ్యం వహిస్తున్నారు. అయితే మన గణతంత్ర రాజ్యం మౌలిక విలువలు, మనుగడ ప్రమాదంలో పడిన ప్రస్తుత సందర్భంలో ప్రజాచర్చ మారాలి. అది స్పష్టంగా, కఠినంగానే కాకుండా క్రూరంగా కూడా జరగాలి. రాహుల్‌గాంధీ మంచి మనిషి, ఉత్తమ భారతీయుడే. అయితే బీజేపీ విద్వేషపాలనను అంతమొందించేందుకు ఆరాటపడుతున్నవారు తమ ప్రధాన ఆశాజ్యోతిగా రాహుల్‌ను చూడడాన్ని మానుకోవడం మంచిది. ప్రధానమంత్రి పదవి విషయంలో నరేంద్ర మోదీకి భావి సవాల్‌దారు అయిన రాహుల్‌లో క్రమశిక్షణ, హుందాతనం, విద్యార్హతలు, నాయకత్వ నైపుణ్యాలు కొరవడ్డాయి. ఎన్నికల సంఘం పక్షపాత కార్యసరళి లాంటి సమస్యపై కూడా ఆయన నిర్విరామంగా పోరాడలేదు. 'ఓటు చోరీ'పై ఒకరోజు విలేఖర్ల సమావేశంలో పాల్గొని, మరుసటి రోజే యూరోప్ లేదా లాటిన్ అమెరికాకు వెళ్లిపోవడాన్నే దేశ ప్రజలు చూశారు. తన 22 ఏళ్ల రాజకీయ జీవితంలో భారత్ జోడో యాత్ర చేసిన కొద్ది నెలలు మాత్రమే ప్రజాసమస్యలపై ఆయన తదేక దీక్షతో శ్రద్ధ చూపడం జరిగింది. బీజేపీ నాయకులు అటువంటి దీక్షతో 365 రోజులూ రేయింబవళ్లు పనిచేస్తుంటారు. ఈ రోజుల్లో ఆయన తన రాజకీయ కార్యకలాపాలను చాలావరకు సామాజిక మాధ్యమాల ద్వారా నిర్వహిస్తున్నారు. ఆయన పోస్టులకు వెన్వెంటనే లైక్‌లు వెల్లువెత్తుతాయి. అయితే ఆయన వ్యాఖ్యలు 24 గంటలలోపే పూర్తిగా విస్మృతమయిపో తున్నాయి! 2004లో లోక్‌సభ సభ్యుడుగా ఎన్నికవక ముందు రాహుల్ ఎక్కడైనా ఏదైనా ఉద్యోగం చేశారా లేదా అన్నది ఎవరికీ తెలియదు. యూపీఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో మంత్రిపదవిని చేపట్టేందుకు ఆయన అంగీకరించలేదు. మరి ఆయన ప్రస్తుత కల్లోల అంతర్జాతీయ పరిస్థితులలో ఈ సువిశాల దేశానికి ప్రభావశీల ప్రధానమంత్రి కాగలరని భారతీయ ఓటర్లు ఎందుకు విశ్వసించాలి? గతంలో చేసిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోలేని చేతకానితనం రాహుల్‌కు ఉన్నది. 2019లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్ నిర్వహించిన 'చౌకీదార్ చోర్' ప్రచారం ఘోరంగా విఫలమవడమే కాకుండా కాంగ్రెస్‌నే ఎదురు దెబ్బతీసింది. అయినప్పటికీ పాలనా వైఫల్యాలు లేదా తన సొంత పార్టీని గ్రామ స్థాయి నుంచి పటిష్ఠం చేయడంపై దృష్టి పెట్టకుండా ప్రధానమంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేయడాన్ని రాహుల్ కొనసాగిస్తున్నాడు. సందర్భవశాత్తు చాలా మంది పట్టించుకోని ఒక వాస్తవాన్ని చెప్పవలసి ఉన్నది: అధికారం వంశపారంపర్య హక్కు కాదనే విషయాన్ని ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలు నిరూపించాయి. అసోంలో తరుణ్ గొగోయ్ కుమారుడు కాంగ్రెస్ ప్రచారానికి నాయకత్వం వహించడం బీజేపీ విజయానికి దోహదం చేసింది. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ తన మేనల్లుడు అభిషేక్‌కు అగ్రప్రాధాన్యమివ్వడం ఆమెకే నష్టదాయకమైనది. తమిళనాడులో స్టాలిన్ తన కుమారుడు ఉదయనిధిని అందలాలు ఎక్కించడం విజయ్ విజయానికి విశేషంగా తోడ్పడింది. కేరళలో పినరయి విజయన్ తన అల్లుడిని ప్రమోట్ చేయడం కాంగ్రెస్ విజయానికి సహాయపడింది. ఆయా పార్టీల జయాపజయాలకు ఇంకా చాలా కారణాలు ఉన్నప్పటికీ వంశపారంపర్య రాజకీయాలకు ప్రజల తిరస్కృతి వాటిలో మరింత ముఖ్యమైనది. కాంగ్రెస్ పార్టీ ప్రథమ కుటుంబంపై ఈ విమర్శలు, కేంద్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని ఏ విధంగాను సమర్థించడం కానే కాదు. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలు, ప్రజా వ్యవస్థలను ఎలా నిస్సారం చేస్తోందో, మీడియాను ఎలా బెదిరిస్తూ వస్తోందో, న్యాయవ్యవస్థను ఎలా లొంగదీసుకున్నదో, ప్రజాస్వామ్య ప్రక్రియలను ఎలా

## ఇంటర్ ఎంసెట్-2026 లో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ,,



**పాయకరావుపేట మీ వార్త ప్రతినిధి,,**మే 30, శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఎంసెట్-2026 లో మంచి ర్యాంకులు సాధించి ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ రామకృష్ణారెడ్డి శనివారం తెలిపారు. తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో కెమిస్ట్రీ విభాగంలో ఇ వాసు 8 వ ర్యాంక్, ఎన్ నాగేశ్వరి 45 వ ర్యాంక్, పి మైథిలి 99 వ ర్యాంక్, లైఫ్ సైన్స్ విభాగంలో కె స్నేహ 48 వ ర్యాంక్, ఫిజిక్స్ విభాగంలో వై దీప్తి 69 వ ర్యాంక్, జువాలజీ విభాగంలో వై పావని 84 వ ర్యాంక్, ఎస్ లోకేశ్వరి 98 వ ర్యాంక్ సాధించారని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... స్వయం ఉపాధి స్వావలంబన లక్ష్యాలతో సాగే తమ కళాశాలలో డిగ్రీతో పాటుగా వివిధ పోటీ పరీక్షలకు ఇస్తున్న శిక్షణ ద్వారా తమ విద్యార్థులు ఈ విజయాన్ని సాధించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్ వి కె నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

గత సార్వత్రక ఎన్నికలు ముగిసిన కొద్ది రోజులకు యువ కాంగ్రెస్ శాసనసభ్యుడు ఒకరు నాకు తటస్థించారు. తమ నాయకుడు రాహుల్‌గాంధీకి ఐదు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. నేను ఇవ్వగల సలహా ఒక్కటే ఉన్నదని చెప్పాను: వయనాడ్ నుంచి లోక్‌సభకు ప్రియాంకగాంధీ పోటీ చేయకూడదు. నా యీ సలహాను నిర్లక్ష్యం చేస్తారని నిశ్చితంగా చెప్పగలను అని ముక్తాయించాను.

రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ఆయన నాయకత్వం పట్ల విశ్వసనీయతను పెంపొందించిందనడంలో సందేహం లేదు. ఆ యాత్రతో ఆయన ప్రజల మనిషిగా భాసించారు. అయితే సార్వత్రక ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌ను మళ్లీ ఒక కుటుంబ జమీగా అయిపోవడంతో భారత్ జోడో యాత్ర సత్ఫలితాలు వ్యర్థమైపోయాయి. ప్రియాంకగాంధీ వయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. తాను దక్షిణాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నానని, తన సోదరుడు ఉత్తరాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడని, తద్వారా తాము ఈ సువిశాల దేశాన్ని సమైక్యం చేస్తున్నామని ప్రియాంక వాగాడంబరం ప్రదర్శించారు. 2024 సార్వత్రక ఎన్నికలలో 99 సీట్లు గెలుచుకుని కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఆవిర్భవించడంతో రాహుల్ విధేయులు ఆయనను ప్రధానమంత్రి కాబోయే వ్యక్తి అని కీర్తించడం ప్రారంభించారు. దేశ రాజధాని న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న మేధావులు, పాత్రికేయులు కూడా ఆ కీర్తనతో ఏకీభవించారు. రెండు సంవత్సరాల తరువాత వెనుతిరిగి చూస్తే వారి ఆనందోత్సాహాలు తొందరపాటుతో కూడుకున్నవని అనిపిస్తోంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో కేవలం ఒకే ఒక్క రాష్ట్రం-- కేరళ--లో మాత్రమే కాంగ్రెస్ విజయం సాధించింది. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో కాంగ్రెస్ క్రమంగా వెనుకపడిపోతోంది. ఒకప్పుడు కాంగ్రెస్ ఏలుబడిలో ఉన్న గుజరాత్, మధ్యప్రదేశ్, హర్యానాలో బీజేపీ స్వతస్సిద్ధ పాలకపక్షంగా భాసిల్లుతోంది. కాంగ్రెస్ పతనాన్ని రాహుల్‌గాంధీ నిలువరించలేకపోతున్నారు. 2008లో కాంగ్రెస్ నాయకత్వాన్ని ఆయన లాంఛనంగా చేపట్టినప్పుడు దేశ వ్యాప్తంగా ఉన్న ఆ పార్టీ శాసనసభ్యుల సంఖ్య 1204 నుంచి ఇప్పుడు 676కి పడిపోయింది. రాహుల్‌గాంధీని స్వయంగా కలిసి మాటా మంతీ జరిపాను. ఆయనతో నేను ఉత్తర ప్రత్యుత్తరాలూ సాగించాను. జవహర్‌లాల్ నెహ్రూ మునిమనవడు సద్వర్తనుడు, సందేహం లేదు. ఈ కొద్ది పాటి పరిచయం కూడా లేకపోయినప్పటికీ ఆయన పట్ల నాకు అపార సానుభూతి ఉండేది. ఆయన లోనైన వ్యక్తిగత విషాదాలే ఆ సానుభూతిని కలిగించాయి. యాభై ఐదు సంవత్సరాల వయసులో ఉన్న రాహుల్ తన తల్లి సంకల్పసాధనకు ఒక సాధనంగా మిగిలిపోయాడు. సోనియాగాంధీ ఆదేశం మేరకే ఆయన రాజకీయాలలో ప్రవేశించారనే విషయంలో ఎవరికీ సందేహం లేదు. ఆమె చెప్పిన విధంగానే కాంగ్రెస్‌కు సారథ్యం వహిస్తున్నారు. అయితే మన గణతంత్ర రాజ్యం మౌలిక విలువలు, మనుగడ ప్రమాదంలో పడిన ప్రస్తుత సందర్భంలో ప్రజాచర్చ మారాలి. అది స్పష్టంగా, కఠినంగానే కాకుండా క్రూరంగా కూడా జరగాలి. రాహుల్‌గాంధీ మంచి మనిషి, ఉత్తమ భారతీయుడే. అయితే బీజేపీ విద్వేషపాలనను అంతమొందించేందుకు ఆరాటపడుతున్నవారు తమ ప్రధాన ఆశాజ్యోతిగా రాహుల్‌ను చూడడాన్ని మానుకోవడం మంచిది. ప్రధానమంత్రి పదవి విషయంలో నరేంద్ర మోదీకి భావి సవాల్‌దారు అయిన రాహుల్‌లో క్రమశిక్షణ, హుందాతనం, విద్యార్హతలు, నాయకత్వ నైపుణ్యాలు కొరవడ్డాయి. ఎన్నికల సంఘం పక్షపాత కార్యసరళి లాంటి సమస్యపై కూడా ఆయన నిర్విరామంగా పోరాడలేదు. 'ఓటు చోరీ'పై ఒకరోజు విలేఖర్ల సమావేశంలో పాల్గొని, మరుసటి రోజే యూరోప్ లేదా లాటిన్ అమెరికాకు వెళ్లిపోవడాన్నే దేశ ప్రజలు చూశారు. తన 22 ఏళ్ల రాజకీయ జీవితంలో భారత్ జోడో యాత్ర చేసిన కొద్ది నెలలు మాత్రమే ప్రజాసమస్యలపై ఆయన తదేక దీక్షతో శ్రద్ధ చూపడం జరిగింది. బీజేపీ నాయకులు అటువంటి

# సంపాదకీయం

## డేటా సెంటర్లు వెనుక రెండో కోణం

ప్రస్తుత ప్రపంచంలో కృత్రిమ మేధ మౌలిక సదుపాయాలు కూడా రహదార్లు, ఓడరేవుల వంటి వ్యూహాత్మక జాతీయ ఆస్తులుగా మారుతున్నాయి. ఇటీవల విడుదలైన ఒక నివేదిక ప్రకారం, రాబోయే ఐదేళ్లలో భారతదేశంలోని డేటా సెంటర్లలో దాదాపు 7 లక్షల గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లను మోహరించే అవకాశం ఉంది. ఇది దాదాపు 23 బిలియన్ డాలర్ల పెట్టుబడి అవకాశాన్ని సృష్టిస్తుంది. దేశంలో ఎఐ స్వీకరణ, డేటా సెంటర్ల విస్తరణ అనేది ఒక భారీ ఆర్థిక అవకాశాన్ని తెరిచింది. 2025 లో 1.6 గిగావాట్ల (జిడబ్ల్యు)గా ఉన్న భారత్ నిర్మిత డేటా సెంటర్ సామర్థ్యం, 2030 నాటికి దాదాపు 5 జిడబ్ల్యుకు చేరుకుంటుందని అంచనా. దీని వలన దాదాపు 25 బిలియన్ డాలర్ల మూలధన పెట్టుబడి అవసరమవుతుంది. 2024లో 10 బిలియన్ డాలర్లుగా ఉన్న భారతదేశపు ఎఐ మార్కెట్, 39 శాతం సమ్మేళన వార్షిక వృద్ధిరేటు (సిఎజిఆర్)తో 2032 నాటికి 131 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని భావిస్తున్నారు. ఇతర అంచనాల ప్రకారం, కృత్రిమ మేధ భారత ఆర్థిక వ్యవస్థకు 2035 నాటికి 1.7 ట్రిలియన్ డాలర్లను జోడించగలదని ప్రభుత్వ అంచనా: ప్రస్తుతం భారతదేశపు టెక్నాలజీ రంగంలో 60 లక్షల మందికి పైగా ఉపాధి పొందుతున్నారు. గత పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం, 2024లో ప్రారంభించిన 'ఇండియా ఎఐ మిషన్' కింద ఇప్పటికే సుమారు 38,231 జిపియులు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ జిపియులు భారతీయ స్టార్టప్‌లు, అకాడమియాకు తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉంచబడుతున్నాయి. ఇది కొత్త రకాల ఉద్యోగాల సృష్టికి అలాగే దేశీయ పరిశోధనలను ప్రోత్సహించడానికి దోహదపడుతుంది. ఎఐ యుగంలో జిపియులు పారిశ్రామిక యంత్రాలతో సమానంగా మారుతున్నాయి. పెద్దఎత్తున కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలకు లభ్యత కలిగిన దేశాలు ఎఐ మోడల్ డెవలప్‌మెంట్, డిఫెన్స్ టెక్నాలజీలు అలాగే ఎంటర్‌ప్రైజెస్, ఆటోమేషన్‌లో అసమాన ప్రయోజనాలను పొందగలవు. అదే సమయంలో, ప్రతి మౌలిక సదుపాయాల విస్తరణ వలే, ఎఐ డేటా సెంటర్లకు కూడా తీవ్రమైన సవాళ్లు ఉన్నాయి. ఎఐ డేటా సెంటర్లు చాలా ఎక్కువ విద్యుత్తును వినియోగించుకుంటాయి. 2030 నాటికి భారతదేశంలో డేటా సెంటర్ లోడ్ 1.2 జిడబ్ల్యు నుండి 4.5 జిడబ్ల్యుకు అవసరమవుతుందని, ఎఐ-డ్రివెన్ ఫెసిలిటీలు మాత్రమే సంవత్సరానికి అదనంగా 40 50 టెరావాట్-గంటల (టిడబ్ల్యుహెచ్) విద్యుత్తును వినియోగించగలవని అంచనా. డేటా సెంటర్లు 2030 నాటికి భారతదేశం మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో దాదాపు 5 శాతాన్ని వినియోగిస్తాయని నివేదికలు హెచ్చరిస్తున్నాయి. దాదాపు 13.5 జిడబ్ల్యు వరకు ఎలక్ట్రిసిటీ డిమాండ్ ను చేరుకోవచ్చు. ప్రస్తుత ఎలక్ట్రిసిటీ గ్రిడ్‌పై ఈ ఒత్తిడి, భారీ స్థాయి విద్యుత్ కోతలకు లేదా వోల్టేజ్ అస్థిరతకు కారణం కావచ్చు. డేటా సెంటర్లు అధిక ఉష్ణోగ్రతను నియంత్రించుకోవడానికి భారీ మొత్తంలో నీటిని ఉపయోగిస్తాయి. 2024లో భారతదేశపు డేటా సెంటర్లు సుమారు 150 బిలియన్ లీటర్ల నీటిని వినియోగించుకున్నాయి. అలాగే 2030 నాటికి ఈ సంఖ్య 358 బిలియన్ లీటర్లకు దాదాపు రెట్టింపు లేదా మూడు రెట్లు అవుతుంది. ఒక్క డేటా సెంటర్ రోజుకు సుమారు 20 లక్షల లీటర్ల నీటిని ఉపయోగించే అవకాశం ఉంది. ఇప్పటికే తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్న భారతదేశంలో, ఇది స్థానిక జలాశయాలను మరింత దెబ్బతీస్తుంది. పెద్ద నగరాల్లో డేటా సెంటర్లు కేంద్రీకృతమై ఉండటం వలన ఈ నీటి సంక్షోభం మరింత తీవ్రమవుతుంది. కార్బన్ ఉద్గారాలతోపాటు, ఇంకా పర్యావరణానికి ఇతర నష్టాలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఇ -వేస్ట్ ఉత్పత్తి చేసే దేశం. జిపియులు అలాగే ఎఐ హార్డ్‌వేర్ ర్యాపిడ్ రీప్లేస్‌మెంట్ ఎలక్ట్రానిక్ వేస్ట్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. అంతేకాకుండా, దక్షిణాసియాలో చాలా వరకు ఎఐ విస్తరణ దృశ్యాలు ఇప్పటికీ స్థిరత్వ పరిగణనలను పూర్తిగా విడిచిపెడుతున్నాయి. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోని 20 శాతం డేటాను సృష్టిస్తుండగా, ప్రపంచంలోని డేటా సెంటర్లలో కేవలం 3 శాతం మాత్రమే ఇక్కడ ఉన్నాయి. ఇది పెద్ద వృద్ధి అవకాశాన్ని సూచిస్తుంది. కానీ భారీ మౌలిక సదుపాయాల పెట్టుబడులు అవసరమవుతాయి. వాణిజ్య దృక్కోణం నుండి, ఇది లాభదాయకంగా కూడా ఉంటుంది. పెద్ద- స్థాయి జిపియు మోహరింపులు 25.5 శాతం నుండి 28 శాతం వరకు అంతర్గత రాబడి రేటును సృష్టించగలవు. ఇది పెట్టుబడిని ఆకర్షిస్తుంది. వచ్చే ఐదేళ్లలో దేశంలో డేటా సెంటర్ కెపాసిటీ సుమారు 1.6 జిడబ్ల్యు నుండి 5 జిడబ్ల్యుకు చేరుకోబోతోంది. ఇది పెట్టుబడిదారులు అలాగే టెక్నాలజీ సంస్థలకు ఒక సువర్ణ అవకాశం కూడా. మరిన్ని కనుగొనండి బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జాతీయ వార్తలు వార్తల వీడియోలు భారతదేశం తన డేటా సెంటర్ సామర్థ్యాన్ని విస్తరించడం ద్వారా తన కృత్రిమ మేధ లక్ష్యాలను సాధించాలనుకుంటోంది. ఇది అమలు చేయబడిన భారీ పెట్టుబడులు నిస్సందేహంగా ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవింపజేస్తాయి, సాంకేతిక రంగాన్ని ముందుకు నడిపిస్తాయి. అయితే, దీని కోసం అధిక విద్యుత్, భారీ మొత్తంలో నీటి వినియోగం వల్ల కలిగే సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కోవడం చాలా అవసరం. భారతదేశం 2030 నాటికి 50 శాతం పునరుత్పాదక ఇంధన లక్ష్యాన్ని చేరుకున్నప్పటికీ, ఎఐ వృద్ధి ఆ ఇంధన పునాదులను పరీక్షించనుంది. అదే విధంగా, తీవ్ర నీటి కొరత ఉన్న దేశంలో, సాంప్రదాయ జల శీతలీకరణ ప్రత్యామ్నాయాలు ఇకపై సాధ్యం కాకపోవచ్చు. అలాగే, నివేదికల ప్రకారం, ప్రస్తుతం రాష్ట్ర స్థాయి డేటా సెంటర్ విధానాలలో సస్టైనబిలిటీ ప్రొవిజన్లు చాలా తక్కువగా ఉన్నాయి. భారతదేశం విజయం సాధించాలంటే, ఈ అంతరాలను వెంటనే పూడ్చుకోవాలి.



## ఓటీటీలో దూసుకెళ్తున్న 'డ్రింకర్ సాయి'

ధర్మ మహేష్ హీరోగా కిరణ్ తిరుమలశెట్టి దర్శకత్వంలో ధర్మ మహేశ్ హీరోగా నటించిన చిత్రం 'డ్రింకర్ సాయి'. 'బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్' అనే ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కిన ఈ చిత్రం 2024 డిసెంబర్‌లో థియేటర్స్‌లో విడుదలై యావరేజ్ టాక్ సంపాదిం చుకుంది. కానీ దాదాపు ఏడాదిన్నర ఓటీటీలోకి వచ్చి.. ఇక్కడ మంచి టాక్‌తో దూసుకెళ్తోంది. జీ5 ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రం ప్రస్తుతం ఫ్రీ ఆన్ జీ5 విభాగంలో టాప్-1 ట్రెండింగ్ మూవీగా దూసుకుపోతూ ప్రేక్షకుల ఆదరణను సొంతం చేసుకుంటోంది. ఈ సినిమాలో ఒక సాధారణ యువకుడి జీవితంలో జరిగే పరిణామాలను, అతని ప్రేమ, ఆత్మగౌరవం, భావోద్వేగ సంఘర్షణలను ధర్మ మహేష్ ఎంతో నేచురల్‌గా నటించారు. కొన్ని కీలక సన్నివేశాల్లో ఆయన ఎక్స్‌ప్రెషన్స్, డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ ప్రేక్షకులను కట్టిపడేస్తున్నాయి. అందుకే థియేటర్లలో మంచి పేరు తెచ్చుకున్న ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలో మరింత పెద్ద స్థాయిలో ఆదరణ పొందుతోంది. అలాగే ఈ చిత్రంతో బెస్ట్ డెబ్యూ యాక్టర్‌గా దుబాయ్‌లో జరిగిన గామా అవార్డ్ అందుకున్నారు ధర్మ మహేష్. హీరోయిన్‌గా నటించిన ఐశ్వర్య శర్మ తన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకోగా, ఆమెకు ధర్మ మహేష్‌తో ఉన్న కెమిస్ట్రీ సినిమాకు మరో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. అలాగే రీతూ చౌదరి, పోసాని కృష్ణ మురళీ, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, భద్రం, కిర్రాక్ సీత, ఫన్ బకెట్ రాజేష్, రాజ ప్రజ్వల్ తదితరులు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేసి కథను మరింత బలపరిచారు.




## సందీప్ రెడ్డి వంగా బ్యానర్‌లో మ్యూజికల్ కామెడీ.. 'రోమాంచకం' ఫస్ట్ లుక్ రిలీజ్

'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో సంచలన విజయాలను అందుకున్న స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సరికొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. టాలీవుడ్ యువ నటులు సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రోమాంచకం'. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను సందీప్ సమర్పించబోతున్నాడు. ఈ సందర్భంగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సందీప్ రెడ్డి వంగా సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా సినిమాపై తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తూ ఒక ఎమోషనల్ నోట్ కూడా రాసుకొచ్చారు. చలనచిత్ర పరిశ్రమలో పంపిణీదారుగా తనకు ఇది మొదటి ప్రాజెక్ట్ అని వెల్లడించారు. కథ వింటున్నంత సేపూ తాను ఎంతగానో నవ్వుకున్నానని, ఈ వినోదం వెనుక ఒక బలమైన ఎమోషన్ కూడా దాగి ఉందని ఆయన పేర్కొన్నారు. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై ఎంతో వైవిధ్యమైన మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ చిత్రంగా ఈ 'రోమాంచకం' సినిమా రాబోతోందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. మరోవైపు, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం 'స్పిరిట్' (రాజూఅతీత్) 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, క్రిషన్ కుమార్, ప్రభాకర్ రెడ్డి వంగా సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ సినిమాకు సంబంధించి విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లలో ప్రభాస్ షర్ట్‌లెస్ లుక్‌లో, ఒంటిపై గాయాలు, బ్యాండేజీలతో కనిపించి అభిమానుల్లో భారీ అంచనాలను పెంచేశారు. లాంగ్ హెయిర్, గడ్డం, మీసాలతో ఉన్న ప్రభాస్ లుక్.. సందీప్ వంగా మునుపటి చిత్రం 'యానిమల్'లో రణబీర్ కపూర్ లుక్‌ను గుర్తుచేసేలా ఉందని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. ఈ సినిమాలో తృప్తి దిమ్రి కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ పవర్‌ఫుల్ విలన్ పాత్రలో కనిపించబోతున్నారు.

## రూ.300 కోట్ల క్లబ్‌లోకి 'కరుప్పు'.. బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న సూర్య డివైన్ బ్లాక్‌బస్టర్

తమిళ స్టార్ హీరో సూర్య మరోసారి తన స్టార్ పవర్‌ను బాక్సాఫీస్ వద్ద నిరూపించారు. టాలెంటెడ్ దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన 'కరుప్పు' చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకులను ఆకట్టుకుంటూ విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. డివైన్ ఎలిమెంట్స్, కమర్షియల్ అంశాలు, భావోద్వేగాలతో రూపొందిన ఈ చిత్రం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన రూ.300 కోట్ల గ్రాస్ కలెక్షన్ల మైలురాయిని అధిగమించి కొత్త రికార్డు సృష్టించింది. సినిమా విడుదలైనప్పటి నుంచి అన్ని ప్రాంతాల్లోనూ అద్భుతమైన స్పందన లభిస్తోంది. ముఖ్యంగా సూర్య పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, ఎమోషనల్ పర్ఫార్మెన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దీంతో కుటుంబ ప్రేక్షకులు, యువత, మాస్ ఆడియన్స్ నుంచి సమానమైన ఆదరణ లభిస్తోంది. 'కరుప్పు' కథలోని ఆధ్యాత్మిక నేపథ్యం, భారీ స్థాయి విజువల్ ట్రీట్, కమర్షియల్ ఎలిమెంట్స్ సమతుల్యత సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయి. ప్రేక్షకులను ఆరంభం నుంచి క్లైమాక్స్ వరకు ఆసక్తిగా కట్టిపడేసే విధంగా దర్శకుడు ఆర్జే బాలాజీ కథను తెరకెక్కించారని సినీ విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు. ఇప్పటికే రెండు వారాల విజయవంతమైన రన్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం మూడో వారంలోకి కూడా అదే జోరుతో అడుగుపెట్టింది. సాధారణంగా పెద్ద సినిమాల వసూళ్లు రెండో వారానికే తగ్గుముఖం పడుతుంటాయి. కానీ 'కరుప్పు' మాత్రం వీక్‌డేస్‌లో కూడా బలమైన కలెక్షన్లు నమోదు చేస్తూ బాక్సాఫీస్ వద్ద తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. సినిమా విజయంలో సాంకేతిక విభాగం పాత్ర కూడా కీలకమైంది. యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ అందించిన నేపథ్య సంగీతం, పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే ప్రముఖ సినిమాటోగ్రాఫర్ జి.కె. విష్ణు అందించిన అద్భుతమైన విజువల్స్ సినిమాకు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్.ఆర్. ప్రకాష్ బాబు, ఎస్.ఆర్. ప్రభు ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. భారీ నిర్మాణ విలువలు, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటోంది. రూ.300 కోట్ల మార్క్‌ను దాటిన 'కరుప్పు' ఇప్పుడు మరిన్ని వసూళ్ల రికార్డులపై కన్నేసింది. మూడో వారంలో కూడా థియేటర్లలో బలమైన ఆక్యుపెన్సీ కొనసాగుతుండటంతో ఈ చిత్రం ఫైనల్ రన్ ముగిసే సమయానికి మరిన్ని చారిత్రాత్మక రికార్డులు సృష్టించే అవకాశాలు కనిపిస్తున్నాయి. సూర్య కెరీర్‌లోనే కాకుండా, తమిళ సినీ పరిశ్రమలో కూడా 'కరుప్పు' ఒక ప్రత్యేక విజయగాథగా నిలిచేలా కనిపిస్తోంది.




## 'హౌస్ ఆఫ్ ది డ్రాగన్' సీజన్ 3 ట్రైలర్ రిలీజ్.. జూన్ 22 నుండి స్ట్రీమింగ్!




హాలీవుడ్ పాపులర్ ఫాంటసీ డ్రామా సిరీస్ 'హౌస్ ఆఫ్ ది డ్రాగన్' సీజన్ 3 ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. వెస్టరోస్ సామ్రాజ్యంలో ఐరన్ థ్రోన్ కోసం జరిగే భీకర పోరాటాన్ని కళ్లకు కట్టినట్లు చూపించబోతున్నట్లు తెలుస్తుంది. రక్తపాతం లేకుండా కింగ్స్ ల్యాండింగ్ నగరాన్ని స్వాధీనం చేసుకుంటామని ట్రైలర్ ప్రారంభంలో రాన్యా టార్గేరియన్ చెప్పినప్పటికీ, పరిస్థితులు దానికి భిన్నంగా మారి ఆమె తన డ్రాగన్లు, సైన్యంతో నగరాన్ని ముట్టడించడం, అది అగ్నికీలల్లో చిక్కుకోవడం ఇందులో చూపించారు. ముఖ్యంగా అత్యంత రక్తపాతంతో కూడిన నౌకా యుద్ధంగా పేరొందిన 'బాటిల్ ఆఫ్ ది గల్లెట్'ను ఈ సీజన్‌లో చూపించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ క్రేజీ సిరీస్ భారతదేశంలో జూన్ 22 నుంచి 'జియోహాట్‌స్టార్' ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో స్ట్రీమింగ్ కానుంది.

## యాక్షన్ మోడ్‌లో కరిష్మా కపూర్.. ఆసక్తికరంగా 'బ్రౌన్' ట్రైలర్

బాలీవుడ్ సీనియర్ నటి కరిష్మా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్ 'బ్రౌన్'. ఈ సిరీస్ ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే.. సిరీస్ కోల్‌కతా నేపథ్యంలో సాగే ఒక సైకలాజికల్ క్రైమ్ థ్రిల్లర్ అని తెలుస్తుంది. ఒకప్పుడు నగరంలోనే అత్యుత్తమ పోలీసు అధికారిణిగా పేరు తెచ్చుకుని ఆ తర్వాత జరిగిన కొన్ని సంఘటనల వల్ల మానసిక క్షోభను అనుభవిస్తూ, మద్యానికి బానిసైన రీటా బ్రౌన్ (కరిష్మా కపూర్) అనే ఆఫీసర్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. నగరంలో ఒక ప్రముఖ వ్యాపారవేత్త కుమార్తె దారుణ హత్యకు గురికావడంతో, ఈ కేసును దర్యాప్తు చేయడానికి రీటా బ్రౌన్ మళ్లీ విధుల్లోకి రావలసి వస్తుంది. ఈ క్రమంలో ఆమె తన జూనియర్ ఆఫీసర్ ఇన్‌స్పెక్టర్ అర్జున్ (సూర్య శర్మ)తో కలిసి విచారణను ప్రారంభిస్తుంది. ఈ కేసును ఛేదించే ప్రక్రియలో వారు తమ వ్యక్తిగత జీవితంలోని బాధలను, గతాన్ని ఎలా ఎదుర్కొన్నారనేదే ఈ సిరీస్ కథాంశం. ఈ సిరీస్ గురించి కరిష్మా కపూర్ మాట్లాడుతూ, "రీటా బ్రౌన్ పాత్ర నేను ఇప్పటివరకు పోషించిన పాత్రల కంటే పూర్తి భిన్నమైనది. ఆమెలో ఎన్నో లోపాలు, బలహీనతలు ఉన్నప్పటికీ, జీవితంలో ముందుకు సాగే పట్టుదల ఉంది. ఈ కథలోని భావోద్వేగాలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి" అని పేర్కొన్నారు. అలాగే నటుడు జిష్ణు సేన్‌గుప్తా మాట్లాడుతూ, ఈ సిరీస్ కేవలం ఒక సాధారణ సస్పెన్స్ థ్రిల్లర్‌లా కాకుండా, ప్రతి పాత్రలోనూ ఎంతో లోతు, భావోద్వేగాలు ఉంటాయని, కోల్‌కతా నగరం ఈ కథలో ఒక ముఖ్యమైన భాగంగా నిలిచిందని చెప్పారు. అభినయ్ డియో దర్శకత్వంలో, జీ స్టూడియోస్ నిర్మించిన ఈ 'బ్రౌన్' వెబ్ సిరీస్ జూన్ 5 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ 'జీ5' లో స్ట్రీమింగ్ కాబోతుంది.

